# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 10, జులై 2023 | 16 పేజీలు






## రామనామంతో మారుమోగిన భద్రాద్రి

16లో...



# కల్పతరువు భద్రాచలం పేపర్ బోర్డ్

వివరాలు 2లో..

- పేపర్ ఉత్పత్తిలో అగ్రగామి ఐటీసీ పీఎస్‌పీడీ
- -వేలాదికోట్లతో మరో ప్లాంట్‌ను ప్రారంభించపోతున్న ఐటీసీ పీఎస్‌పీడీ
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి
- -సీఎస్ఆర్ పథకం ద్వారా కోట్ల నిధులతో వివిధ సేవలు
- విపత్కర పరిస్థితుల్లో నేనున్నానని భరోసా కల్పిస్తున్న ఐటీసీ పీఎస్‌పీడీ
- భద్రాద్రి జిల్లాలో ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు అమోఘం
- పేదవాడికి దరిచేరిన ఐటీసీ పీఎస్‌పీడీ సీఎస్ఆర్ పథకం
- నూతన ప్లాంట్ నిర్మాణం కొరకు ప్రజాభిప్రాయ సేకరణలో పెనుసవాళ్లను ఎదుర్కొనున్న ఐటీసీ పీఎస్‌పీడీ

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీసీ పీఎస్‌పీడీ మరో నూతన అధ్యాయానికి నాంది పలుకుతోంది.. భారతదేశంలోనే అతిపెద్ద వ్యాపార సంస్థ అయిన ఐటీసీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న భద్రాచలం పేపర్‌బోర్డ్ పేపర్ ఉత్పత్తి రంగంలో ఆసియా ఖండంలోనే అగ్రగామిగా పేరుగాంచింది. గత 45 సంవత్సరాల క్రితం నిర్మించబడిన పేపర్ బోర్డు కర్మాగారం అంచెలంచెలుగా పెరుగుతూ 7 ప్లాంట్‌లతో పేపర్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నది.**

భద్రాచలం, ప్రభాతవార్త

కర్మాగారం విస్తరణలో భాగంగా ఐటీసీ సంస్థ సుమారు రూ.4వేల కోట్ల నిధులతో అత్యంత ఆధునీకరణతో కూడిన యంత్ర సామాగ్రితో 8వ ప్లాంట్‌ను, పరిశ్రమ నిర్వహణకు అవసరమైన విద్యుత్‌ప్లాంట్‌ను నిర్మించ తలపెట్టినది. దీనితో ఇప్పటి వరకు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న సుమారు 2500ల మంది ఉద్యోగులతో పాటు మరో 1000 మందికి



2లో..

# బిఆర్ఎస్ మేలుకోసమే బండి సంజయ్‌ని మార్చారు

- -అసెంబ్లీకి పార్లమెంట్‌కి ముందస్తు ఎన్నికలు
- -కార్మిక రంగానికి కారు చీకట్లు
- -మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌కు మేలు చేయడానికి రాష్ట్రంలో బీజేపీ బండి సంజయ్‌ని మార్చి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించింది అని మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీకి పార్లమెంటరీ ఎన్నికలు ముందస్తుగానే వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలను, ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, ఇప్పుడు వాటికి రంగులు వేయించి తమ ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా కేంద్ర మంత్రిగా జిల్లాకు

## మాటలతో, హామీలతో కరకట్ట ఎత్తు పెరగదు

-సీపీఎం పాదయాత్రకు మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



2లో..



వివరాలు లోపలి పేజీల్లో...

## వైభవోపేతంగా మహంకాళి అమ్మవారి బోనాల పండుగ

# కల్పతరువు ... భద్రాచలం పేపర్‌బోర్డ్

(మొదటి పేజీ తరువాయి..)

పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కలగనుంది. ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ పరిశ్రమల చట్టం నిబంధనల ప్రకారం సంస్థ సాధించే నికర లాభంలోని 2 శాతం మూలధనాన్ని పరిశ్రమ ప్రభావిత ప్రాంతాలలో విద్య,వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, అటవీ సంరక్షణ, క్రీడల ప్రోత్సహం, పారిశుద్ధ్యం వంటి మౌళిక వసతులకు సీఎస్‌ఆర్ నిధుల పేరుతో ప్రతి సంవత్సరం సుమారు రూ.20కోట్ల వరకు ఖర్చు పెడుతున్నది. ఈ విధంగా ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ ఈ ప్రాంత ప్రజలకు ఒక కల్పతరువుగా, జీవనోపాధిగా మారిందంటే అతిశయోక్తి కాదు.

**-వేలాదికోట్లతో మరో ప్లాంట్‌ను ప్రారంభించపోతున్న ఐటీసీ పీఎస్‌పీడీ**

పేపర్ వ్యాపార రంగంలో అగ్రగామి అయిన ఐటీసీ పీఎస్‌పీడీ ప్లాంట్ విస్తరణలో భాగంగా మరో రూ.4వేలు కోట్ల నిధులను భద్రాచలం పేపర్ బోర్డుకు ఐటీసీ సంస్థ కేటాయించింది. ఈ నిధులతో సంస్థ అధునాతనమైన యంత్ర సామాగ్రితో 8వ ప్లాంట్‌ను నిర్మించనున్నది. అంతేకాకుండా ప్లాంట్ నిర్వహణకు అవసరమైన విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించనున్నది. సుమారు 4 వందల ఎకరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పేపర్‌బోర్డు 8వ ప్లాంట్‌ను కూడా ఇదే ప్రదేశంలో నిర్మిస్తుంది. ఈ ప్లాంట్ నిర్మాణం వలన ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయి. ఇప్పటికే ప్రత్యక్షంగా 3500ల మంది జీవనోపాధి పొందినోళ్ళుగా, పరోక్షంగా వేలాది ఎకరాల్లో ముడి సరుకుకు అవసరమైన జామాయిల్ తోటలను సాగుచేస్తూ రైతులు , రవాణా విభాగంను, మార్కెటింగ్ విభాగంలోను, లక్షలాది మంది లబ్ధిపొందుతున్నారు. మరో నూతన ప్లాంట్ నిర్మాణం నిర్మాణం ద్వారా మరింత మందికి ఉపాది అవకాశాలు పొందే అవకాశం ఉంది. ఐటీసీ సంస్థ భారతదేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఎటువంటి పెట్టుబడులు పెడుతూ వివిధ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఇంత పెద్ద ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం పీఎస్‌పీడీ సంస్థకు దక్కడంపై ఇటు ఐటీసీ పీఎస్‌పీడీ ఉద్యోగులు, ఇక్కడి ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా హర్షం వ్యక్తం చేస్తుంది.

**-సీఎస్‌ఆర్ పథకం ద్వారా కోట్ల నిధులతో వివిధ సేవలు**

కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా ఐటీసీ పీఎస్‌పీడీ సాధించే లాభాలలో రెండు శాతం నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసిన 6 నెలల లోపు వివిధ సామాజిక కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నవి. ముఖ్యంగా పేదరికం నిర్మూలన, విద్య,వైద్య ఆరోగ్య పారిశుద్ధ్యం, త్రాగునీరు, పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించడం, గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రజలకు జీవనోపాధిని సృష్టించడం, కళా మరియు సంస్కృతి రక్షణ, క్రీడాభివృద్ధి, విపత్తులను ఎదుర్కోవడం, విపత్తుల్లో బాధితులకు సహాయం అందించడం వంటి మౌళిక సదుపాయాలను కల్పించడంలో సీఎస్‌ఆర్ నిధుల ద్వారా ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు నిర్వహిస్తున్నవి. ఇందులో భాగంగా ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారం చుట్టుపక్కల ప్రాంతాలైన, పరిశ్రమ కాలుష్య ప్రభావిత ప్రాంతాలైన 12 గ్రామపంచాయతీల పరిధిలో ప్రజలకు సేవలు నిర్వహిస్తున్నది. ఇప్పటికే అనేకమందికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం, సారపాక పారిశ్రామిక ప్రాంతానికి త్రాగునీరు వసతి కల్పించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. భద్రాచలం, సారపాక, గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యంపై కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది. వావ్ సంస్థ ద్వారా ఈ పంచాయతీల్లో ఘన వ్యర్థ పదార్థాలు నిర్వహణకు రూ.1.5కోట్ల నిధులు కేటాయించి కార్యకలాపాలు నిర్వహించింది. అదేవిధంగా తడిపొడిచెత్తల ప్రాధాన్యతపై అనేక అవగాహన సదస్సులు నిర్వహిచింది. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు వైద్యపరికరాలు, మౌళిక వసతులు కొరకు రూ.50లక్షలు కేటాయించింది. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో గ్రంథాలయం నిర్మాణం కోసం లక్షలాది రూపాయలను కేటాయించింది. అదేవిధంగా దత్తత గ్రామాలలో శానిటేషన్, త్రాగునీటి కొరకు నిత్యం నిధులు కేటాయిస్తూనే ఉంది. భద్రాచలం పట్టణం నందు గ్రీన్ టెంపుల్ కొరకు రూ.30లక్షల నిధులను కేటాయించింది. ఇలా ప్రతి సంవత్సరం ప్రజల మౌళిక వసతులు కొరకు నిధులు ఖర్చు చేస్తూనే ఉన్నది.

**-విపత్కర పరిస్థితుల్లో నేనున్నానని భరోసా కల్పిస్తున్న ఐటీసీ పీఎస్‌పీడీ**

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలైన భద్రాచలం, సారపాక, నాగినేనిప్రోలు, బూర్గంపహాడ్, మోతె, ఇరవెండి గ్రామాలకు వరదల సమస్యంలో ఎనలేని సేవలను అందిస్తూ మనోధైర్యం కోల్పోయిన ఎందరో వరద బాధితులను ఐటీసీ పీఎస్‌పీడీ హక్కున చేర్చుకుని మనోధైర్యం కల్పించింది. 2022వ సంవత్సరం జూలై నెలలో కనివినీ ఎరుగని రీతిలో సంబవించిన విపత్తుకు ఐటీసీ పీఎస్‌పీడీ అందించిన సహకారం మరువలేనిది. ప్రభుత్వ సేవలకు మించి రాత్రింపగళ్ళు సంస్థ ఉద్యోగులు, యాజమాన్యం, సహాయ సహకారాలు అందించింది. అదేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా విలయతాండవం చేసిన కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఆఘమేఘాల ఆక్సిజన్ ప్లాంట్‌ను నిర్మించి కరోనా బాధితులకు ప్రాణభిక్ష ప్రసాదించింది. అంతేకాకుండా అనేక మంది కరోనా భాధితులకు, ప్రజలకు లాక్‌డౌన్ సమయంలో భోజన వసతి, వైద్యసహాయం అందించిన విధానం ఎప్పటికి మరువలేనిది. లాక్‌డౌన్ సమయంలో ప్రజలు ఆర్థికంగా కృంగిపోయి పూట గడవని పరిస్థితుల్లో నిత్యావసర వస్తువులు, శానిటేషన్‌లు, మాస్కులు వంటి అనేక సహాయ సహకారాలను ఇంటింటికి అందజేసింది. ఈ విధంగా ఎటువంటి విపత్కరమైన పరిస్థితితులోనైనా ఈ ప్రాంత ప్రజలకు మనోధైర్యం కల్పిస్తూ సేవలందిస్తుంది.

**-పేదవాడికి దరిచేరని ఐటీసీ పీఎస్‌పీడీ సీఎస్‌ఆర్ పథకం**

ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ అమలు చేస్తున్న సీఎస్‌ఆర్ నిధుల వినియోగంలో నేటికి అనేకమంది పేదలకు దరి చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థకు అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తుల సూచనల మేరకే నిధులు వినియోగం, అభివృద్ధి పనుల అమలు జరుగుతున్నాయని, ఆ వ్యక్తులను ప్రసన్నం చేసుకున్న వారికే సీఎస్‌ఆర్ నిధులు ఫలితాలు దక్కుతాయని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. సంస్థ యాజమాన్యం కూడా ప్రజల నుండి ఎదురవుతున్న విమర్శలను నివృత్తి చేయడంలో విఫలమవుతుంది. సంస్థ ప్రతినిధులు నేరుగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి అక్కడి సమస్యలను గుర్తించి ఆ దిశగా నిధులను వినియోగిస్తే సంస్థ పట్ల ఈ ప్రాంత ప్రజలకు ఆధరాభిమానాలు మరింత పెరుగుతాయని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి. సంస్థ ప్రతినిధులు కొంతమంది వ్యక్తులకే కార్యకలాపాలను పరిమితం చేస్తున్నారని, అందరిని కలుపుకుపోవడం లేదని ఆరోపణలు సైతం ఉన్నాయి. సంస్థ ప్రతినిధుల యొక్క విధానాలను అలుసుగా తీసుకున్న కొంతమంది వ్యక్తులు సమస్యలు సృష్టిస్తూ వారే సమస్య పరిష్కారం చేస్తున్నట్లు నటిస్తూ పబ్బం గడుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా సంస్థ నిజమైన అర్హులను గుర్తించి వారి అభివృద్ధి కొరకు కృషి చేయాలని మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-నూతన ప్లాంట్ నిర్మాణం కొరకు ప్రజాభిప్రాయం సేకరణలో పెనుసవాళ్లను ఎదుర్కొనున్న ఐటీసీ పీఎస్‌పీడీ**

ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం కావడంతో సంస్థపై ఆరోపణలు అవాస్తవాలు రాజ్యమేలుతున్నాయి. దీనితో ప్రజల నుండి అనేక సవాళ్ళను ఈ నెల 14వ తారీఖున జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణలో ఎదుర్కోవాల్సి ఉంటుందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఐటీసీ సంస్థ చేస్తున్న సేవల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి సంస్థ వలన ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్యం, అనారోగ్య సమస్యలను ఏ విధంగా పరిష్కరించబోతుంది ..? వాటికి ప్రజల యొక్క అభిప్రాయాలను సేకరించడం .. వాటి పరిష్కారంలో ప్రజల నమ్మకాన్ని పొందడం వంటి విషయాలపై దృష్టి కేంద్రీకరించి క్షేత్రస్థాయిలో పనిచేస్తే ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ప్రజల నుండి ఆగ్రహావేశాలు తగ్గే అవకాశం ఉందని మేధావి వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ప్రజల నుండి తీవ్ర విమర్శలు రాబోతున్నాయని, ఎట్టి పరిస్థితులల్లో నూతనంగా నిర్మించబోయే 8వ ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకుంటారని అనుమానంతో ప్రజాభిప్రాయ సేకరణ సంస్థ ఆధీనంలో ఉన్న కళాశాల ప్రాంగణంలో భారీ సెక్యూరిటీ నడుమ నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి ఆరోపణలన్నింటికి చెక్ పెడుతూ ప్రజలను మానసికంగా ఒక అవగాహన తీసుకువచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో సహకరించే విధంగా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మేధావి వర్గాలు పేర్కొంటున్నాయి.

## బిఆర్ఎస్ మేలుకోసమే బండి సంజయ్‌ని మార్చారు...

(మొదటి పేజీ తరువాయి..)




ఎంతో అభివృద్ధి చేసానని గుర్తు చేశారు. పాలేరు నుండి పర్ణశాల వరకూ జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్‌దే అని అన్నారు. కార్మిక రంగానికి రాష్ట్రంలో కారు చీకట్లు కమ్ముకున్నాయని, వారి ఘోస నేటి ప్రభుత్వాలకు పట్టడం లేదని అన్నారు. సీఎం కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోడీ ఒకటేనని పేర్కొన్నారు. కేసీఆర్ మోడిది ఒకటే స్వభావం అని ఆరోపించారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశం సమైక్యంగా ఉంచాలని తపన పడుతున్నారని అన్నారు. యావత్తు దేశం మార్పు కోరుకుంటుందని, ప్రజలంతా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేయనుందని జోస్యం చెప్పారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమి లేదని ఆరోపించారు. రెండూ కలిసి కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలని చూస్తున్నాయని విమర్శించారు. మోడీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నరనే రాహుల్ గాంధీపై మోడీ దాడులు చేయిస్తున్నారని అన్నారు. మోడీకి ముహూర్తం దగ్గర పడిందని, యావత్తు దేశం రాహుల్ గాంధీ వైపే ఉన్నారనేది స్పష్టం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పవ్వాల దుర్గాప్రసాద్, డ్డబోయిన నరసింహారావు, మిక్కిలినేని నరేందర్, ముస్తఫ, రఫీదాభేగం, పగడాల మంజుల, రామసహాయం మాధవిరెడ్డి, మట్టా దయానంద్, పాలకుర్తి నాగేశ్వరావు, సూరంపల్లి రామారావు, కట్ల రంగారావు, రామూర్తి నాయక్, యడవల్లి కృష్ణ, నున్నా రామకృష్ణ, మందడి ఇజ్రాయేలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాటలతో, హామీలతో కరకట్ట ఎత్తు పెరగదు

**-సీపీఎం పాదయాత్రకు మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




నాడు వరదలు వచ్చినప్పుడు వచ్చిన ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, గవర్నరు, మంత్రులు అనేక మాటలు చెప్పి నేటికి ఆచరణలో ఏ ఒక్క పని చేయకపోవడం అన్యాయమని ఎంఎల్‌సి నర్సిరెడ్డి అన్నారు. భద్రాచలం పట్టణంలో ముంపు కాలనీలలో పాదయాత్ర కార్యక్రమంకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాటలతో కరకట్ట ఎత్తు పెరగదని, స్లూ ఈజ్ బాగుపడవని, నిధులు మంజూరు చేసి కరకట్ట నిర్మాణం చేపట్టాలని, పోలవరం ముంపు ప్రమాదం ఉంది అని ప్రభుత్వ పెద్దలు, అధికారులూ చెబుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## విభజన హామీలపై స్పందించని మోడీ

**-తెలంగాణపై బిజెపిది సవతితల్లి ప్రేమ**

ప్రభాతవార్త- హన్మకొండ:




రాష్ట్ర విభజన హామీలపై ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న కాజిపేట కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం, ఉక్కు ఫ్యాక్టరీ ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంపై హన్మకొండ సభలో మోడి స్పందించకపోవడం ప్రజలను మోసగించడమేనని అన్నారు. కాజిపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం నాలుగు దశా బ్ధాలుగా పోరాటాలు జరుగుతుంటే వ్యాగన్ మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యు లు ఆదరి శ్రీనివాస్, మండ సదాలోక్ష్మి, జిల్లా నాయకులు ఊట్కూరి రాములు, నకీర్త ఓదేలు మాలోతు శంకర్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

# బీజేపీ సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రధానికె దక్కింది

*ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త:*

వరంగల్‌లో విజయ సంకల్ప దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన సందర్భంగా సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రధానికే దక్కుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు సంఘీబావం తెలుపుతూ అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటవార్పు అయిన భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని మండిపడ్డారు.సీఎం కేసీఆర్ ప్రధాని మోడీ డిల్లీలో దోస్తు గల్లీల కుస్తీ చేస్తున్నారని, కేసీఆర్ చేస్తున్నటువంటి స్కాంలను కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని, రానున్న రోజుల్లు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కాయం అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, రాజు, కౌన్సిలర్ చింతలపని సునీత, శ్రీనివాస్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, లోకేష్, రమేష్, జహంగీర్, కుక్ల నర్సింహులు, మల్లెల శ్రీకాంత్, జైన్, వల్లపు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి అండ: మహేందర్‌రెడ్డి

*ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త:*

కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి అండ నా బలం నా బలగం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ విస్తృత స్థాయి సమావేశంకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేష్, పట్టణ సెక్రటరీ కుండే సంపత్, బొట్ల పరమేశ్వర్, జింకల రామకృష్ణ, దాసి సంతోష్, కోనాపురం నాగరాజు, భరత్, మదు, రవి, జూకంటి ఉప్పలయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# చల్లమల ఫెక్సీ దహన ప్రయత్నఘటన అవాంఛనీయం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్

*మునుగోడు జూలై 09 ప్రభాతవార్త*

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి ప్లెక్సీ దహన ప్రయత్నం ఘటన అవాంచనీయమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. ఆదివారం మండలకేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది గుర్తుతెలియన వ్యక్తులు డబ్బులు ఇచ్చి దళిత బహుజనులను రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేస్తూ చల్లమల కృష్ణారెడ్డి ఫెక్సీని తగలబెట్టడానికి ప్రయత్నించిన ఘటనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుండగులు ఎంతటివారైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ దుర్ఘటనను వెనుకుండి నడిపిస్తున్న కైలాష్ నేతను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. చల్లమల కృష్ణారెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసిఒర్వలేక దళిత బహుజనుల వృతిరేకి అంటూ విమర్శించడం పట్ల మీ స్వార్ధబుద్ది బయటపడిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎస్సీ, బిసి, సామాజిక వర్గాలకు సంబంధించిన నాయకులకు మండల అధ్యక్ష పదవులను కట్టబెట్టిన ఘనత కృష్ణారెడ్డిదన్నారు. అసలైన దళిత బహుజనుల వృతిరేకి వున్న కైలాష్ నేతనే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎరసాని దినేష్, నాయకులు మచ్చపోతుల నరసింహ, బొమ్మగాని అనిల్, పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి మహేష్, పగిళ్ల శ్రీను, రడం వెంకన్న, బోయిపల్లి శ్రీను, జాల చందు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# కరిగిపోతున్న కాలం.....చెదరని స్నేహం

*గరిడేపల్లి జూలై 9 ప్రభాతవార్త*

.పూర్వ విద్యార్థులు గడిపిన తీరు అందరని ఆకట్టుకుందిమండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఆత్మీయసమ్మెళనం అలరించింది..1986 - 87,ఆరవతరగతి, 1990 -91 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు అందరు కలిసి వారంత చదివిన పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మెళనం ఏర్పాటుచేసుకున్నారు. ఏన్నో ఏళ్ల అనంతరం కలిసిన చిన్ననాటి మిత్రులు అంతా ఒకేచోటికి రావడంతో కొంతమంది కాస్త బావోద్వేగానికి గురయ్యారు... చిన్నప్పుడు సన్నిహితంగా మెలిగిన వారంతా ముచ్చట్లతో మునిగిపోయారు. ఆటలు ఆడారు...పాటలు పాడారు...క్లాస్‌రూంలో విషయాలను అందరు నెమరేసుకున్నారు. చదువుకున్న నాటి నుంచి నేడు ఉన్న పరిస్థితులపై ఒకరికి ఒకరు మనసువిప్పి తమ మనోభావాలను పంచుకున్నారు. చిన్న నాటి వ్యక్తిగత విషయాలతో పాటు నేడు కుటుంబాలుగా మారిన పరిస్థితులపై చర్చించుకున్నారు. అనంతరం చిన్ననాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనం గా సత్కరించారు. ఉపాధ్యాయుల ఆశిస్సులను తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉల్లాసభరితంగా సాగిన ఆత్మీయ సమ్మెళనం ఆనందోత్సవాల మధ్య ముగిసింది. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన అప్పటి ఉపాధ్యాయులు రాంమూర్తి, చంద్రారెడ్డితో పాటు ప్రస్తుత హెడ్మాస్టర్ సత్యనా రాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పేటలో కార్మికుల నిరసన ప్రదర్శన సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి




*అశ్వారావుపేట రూరల్, జూలై 9 ప్రభాతవార్త:*

పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు తలపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో నిరసనలో భాగంగా కార్మికులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విగ్రహం వద్ద ఉంచారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే తమ హక్కులు సాధించుకునే దిశలో పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. వెంటనే కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఎసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## బద్య మృతి తీరని లోటు



*కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని బద్యుతండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బద్య మృతి తీరని లోటు అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం నిర్వహించిన బద్య దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని బద్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా ఉంటూ ఆదర్శంగా నిలిచారన్నారు.బద్య సేవలు మరువలేనివని అన్నారు.తొలుత వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, వినోద్, ఇల్లందు యూత్ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు,మాజీ సర్పంచ్ భూక్యా మోహన్‌రావు,సర్పంచ్ గుగులోత్ దేవి,గ్రామపెద్దలు గుగులోత్ భాషానాయక్ తదితరులు పాల్గొని బద్యకు నివాళ్ళు అర్పించి వారి సేవలను కొనియాడటం జరిగింది.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం:బాలు నాయక్

*చింతపల్లి,9జూలై,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ జంగయ్య సారధ్యంలో దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో తెరాస,బిజెపి నుండి దాదాపు 120మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా మోసగిస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.రాబోయే ఎన్నికలలో బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ది చెప్పాలన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నేటికీ ప్రజలు మర్చి పోలేదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు.




# గిరిజన కుటుంబాల్లో పోడు వెలుగులు

**-ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటాం**

**-బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :*
రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలతో గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపిందని బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు అన్నారు. మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మునుపెన్నడూ లేని విధంగా గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా గిరిజనులకు ఆత్మగౌరవ సభలు నిర్వహించి నూతన భవనాలు నిర్మించి ఇచ్చిందన్నారు. పోడు భూముల విషయంలో గిరిజన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పోడు రైతుల పక్షాన నిలబడి నేను ఉన్నాను అంటూ ఆత్మస్థైర్యాన్ని నింపారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమస్యను మాట్లాడి పోడు పట్టాలు ఇప్పించానని అన్నారు. రాష్ట్రంలోని పోడు రైతులు అందరూ పట్టాలు తీసుకుని ఆనందంగా ఉన్నారని అన్ని గ్రామాల్లో సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిరిజనులు రుణపడి ఉంటామని అన్నారు. కొమురంభీం స్ఫూర్తితో జల్ జమీన్ జంగిల్ నినాదంతో నీళ్ల ఇచ్చి పోడు పట్టాలు ఇచ్చి పచ్చదనాన్ని పెంచారని గిరిజనులకు సీఎం కేసీఆర్ దేవుడు అయ్యారన్నారు. గిరిజన రైతులకు బీమా చేయిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఆదివాసీ నాయకులు వట్టం రాంబాబు, జాగృతి జిల్లా అధ్యక్షులు బానోతు పవన్ నాయక్, ఎస్టీ సెల్ నాయకులు సకిని బాబురావు, మండారి సతీష్, బానోతు రమేష్, గుగులోతు గణేష్, ధారవత్ రమా, బర్మావత్ నర్సింహారావు, సోయం కృష్ణ, బానోతు అనూష, వర్సా విజయ్, సుతారి వెంకన్న, ఎదలపల్లి శ్రీను, పాయం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

*అశ్వాపురం,జులై09,ప్రభాతవార్త.*




పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలని మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగురోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు.ఆదివారం వారు అశ్వాపురంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని,ఇతర చట్టబద్ద హక్కులు,సౌకర్యాలు కల్పించాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి శాశ్వత ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ నేడు రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్లు లేకుండాచేసి చివరకు మల్టీపర్పస్ విధానం పేరుతో గ్రామపంచాయతీ కార్మికులను తుమ్మితే ఊడిపోయే ముక్కులు చేశారని అన్నారు.సంఘీభావం తెలిపినవారిలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,కొండాబత్తుల ఉపేందర్,సోమా రాజేశ్‌రెడ్డి,కారం శ్రీను,తదితరులున్నారు.

## ప్రజాప్రతినిధులే పంచాయతీ కార్మికులైన వేళ

*అశ్వాపురం,జులై09,ప్రభాతవార్త.*




పంచాయతీ కార్మికులు గత నాలురోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆదివారం మొండికుంటలోని ప్రధాన వీధుల్లో చెత్త పేరుకుపోవడాన్ని గమనించిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు పూనుకున్నారు.సర్పంచ్ పంచాయతీ ట్రాక్టర్ నడుపుతుండగా వార్డుసభ్యుడు చలమల్ల శివ సహాయంతో ఉపసర్పంచ్ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.స్వయ ంగా ప్రజాప్రతినిధులే చెత్తను తీసివేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాయం

*మణుగూరు రూరల్,.జూలై 09 ప్రభాతవార్త:*
మణుగూరు మండల కేంద్రంలోని పగిడేరు(శాంతినగర్) గ్రామంలో అనోద సత్తెమ్మ మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం పినపాక మాజీ శాస సభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్ధికసాయం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన కర్నే భద్రయ్య ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పాయం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కనకయ్య,కారం నాగేంద్రబాబు, నరేష్, సైదులు, కర్నే పౌలు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వానలు కురవాలని గ్రామ దేవతకు పూజలు

*మణుగూరు రూరల్,.జూలై 09 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని బులియన్ మర్చంట్ ఏరియా రామాలయం గ్రామస్తులు,రైతులు ఆదివారం వానలు కురవాలని గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాకాలం మొదలై సుమారుగా నెల రోజులు గడుస్తున్నా సరైనా వర్షపాతం లేక రైతులు అయోమయంలో పడ్డారు. విత్తనాలు విత్తుకున్నారు. అయిన వర్షాలు మాత్రం కురవడం లేదు. దీంతో రైతులు చేతులు నెత్తిన పెట్టుకొని ఆశతో ఆకాశం వైపు చూస్తున్నారు. ఎక్కడ వేసి విత్తనాలు అక్కడే భూమి పాలు అవుతాయోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాలు కురవాలని పలు గ్రామాల్లో గ్రామ దేవతలకు తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. అందులో భాగంగానే మండలంలో రామాలయం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లి గ్రామదేవతకు డప్పు చప్పులతో పెద్ద ఎత్తున మహిళలు తల బింద చేతబట్టి గ్రామ దేవతకు జలాభిషేకం చేసి సకాలంలో వర్షాలు కురవాలని తమ పాడి పంట పండాలని గ్రామాలు పచ్చగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోలం శ్రీనివాస్, పాయం వెంకటేశ్వర్లు,పాయం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :*



మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు సీపీఎస్ రద్దు కోసం జరుగుతున్న 33 జిల్లాల సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మణుగూరు మండల అధ్యక్షులు మాలోత్ భద్రు, నాగునాయక్, కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, సుధాకర్, రాజా, సురేష్, విష్ణు, బాలు, నాగేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు గృహలక్ష్మీ వర్తింపజేయాలి

**-ఏజెన్సీల్లో రెచ్చిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



*మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :*
నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపంతో భూ ఆక్రమణలను జరుగుతున్నాయని అన్నారు. కొందరూ ప్రభుత్వ భూములు యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారని ఆయన అన్నారు. మణుగూరు మున్సిపాలిటీని రద్దు చేసి గ్రామపంచాయతీగా విభజించాలని పేద ప్రజలందరికీ 100 రోజుల పని కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏజే రమేష్, కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వర రావు, సాంబ శివరావు, నాగమణి, రాజు, నాగేశ్వ రరావు, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలంటూ..ప్రజా సంఘాల ధర్నా

మిర్యాలగూడ రూరల్, జూలై 9 (ప్రభాతవార్త)

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నాయని, సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఈదుగూడ సుందరయ్యచౌరస్తా వద్ద కూరగాయలు, గ్యాస్ బండను ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన కరగాయల ధరలకు భోజనం చేసే పరిస్థితి లేదని, రైతుల వద్ద కూరగాయలు తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులు ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అదే విధంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. బిజెపి ప్రభుత్వంలోని అన్ని రకాల వస్తువులతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు నూకల



జగదీష్‌చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశరాములు పోలేబోయిన వరలక్ష్మి, ఎండి అంజద్, పాదూరి గోవర్ధన, కోడిరెక్క మల్లయ్య, పాతని శ్రీను, పార్వతి, రాజా, ఫాతిమా, మున్నీ, వెంకటయ్య, పాషా, దైద శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా, రైతుబంధులకు దరఖాస్తులు చేసుకోవాలి

## -మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్

మిర్యాలగూడ రూరల్, జూలై 9 (ప్రభాతవార్త)

ఈనెల 10 నుండి ఆగస్టు 5వ తారీఖు లోపు ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు బంధు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్ తెలిపారు. జూన్ 18వ తారీఖు లోపు నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి రైతు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆదార్‌కార్డు, నామిని ఆదార్‌కార్డు జీరాక్స్ పత్రాలతో అందుబాటులో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎఇఒలు అజ్మీరా సైదులు, షఫీ, స్వప్నరెడ్డి, రమేష్, హిమబిందులున్నారు.



# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై 9 (ప్రభాతవార్త)

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి సమస్యల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాలుగవ రోజుకు చేరుకోగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బిల్ కలెక్టర్‌లకు, కారోబార్‌లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 19 వేల జీతాన్ని అందించాలని, స్వీపర్లకు, వర్కర్లకు రూ. 15,500 వేతనాలను అందించాలని, అర్హత కలిగిన కారోబార్లు, బిల్ కలెక్టర్‌లకు పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులపై కార్యదర్శుల ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయితీ కార్మికులు రణపంగ శ్రీనివాస్, గుగ్గిళ్ల ఏడుకొండలు, గుగ్గిళ్ల రవి, బొల్లం నాగరాజు, రణపంగ సైదులు, నరేష్, లావూరి దూదియా, దేవులా, ఎల్లమ్మ, రమణ, నీరజ, వెంకటమ్మ, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు రూ. 19 వేలు కనీస వేతనం ఇవ్వాలి

మోతె, జూలై 9 (ప్రభాతవార్త)

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులకు జీవో 60 ప్రకారం రూ. 19 వేలు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరుగుతున్న నాలుగవ రోజు సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం వీధులను పరిశుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకిరీ చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆడుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన గ్రామపంచాయితీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగి రాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారన్నారు. అనంతరం గ్రామపంచాయితీ కార్మికులు వంటా వార్పు కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కాంపాటి శ్రీను, మండల



అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, అఖిల్, ఎల్లయ్య, ఉపేందర్, తిరపయ్య, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు మంచి నీటి సరఫరా బంద్

మోతె, జూలై 9 (ప్రభాతవార్త)

కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ పరిధిలో మరమ్మత్తులు చేస్తున్నందున రెండు రోజుల వరకు మోతె మండలంలోని 41 గ్రామాలకు మంచి నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ సబ్ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు గాను పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తగు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు సహకరించాలన్నారు.





# నూతన ఎస్సై సాయికుమార్‌ను కలిసిన గ్రామీణ వైద్యులు



బోనకల్ (ప్రభాతవార్త):

కొత్తగా బోనకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బండారు సాయికుమార్‌ను, బోనకల్ మండల గ్రామీణ వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలం, గ్రామాలలోని ప్రజల ఆరోగ్య పరిస్థితులు సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండేది మీరే కనుక మంచి వైద్య సేవలు అందించాలని ఎస్ఐ సాయికుమార్ సూచించారు. అలాగే పలు అంశాలపైన చర్చించారు. త్వరలో జరగబోయే ఆర్ఎంపీడబ్ల్యూఏ జనరల్ బాడీ సమావేశానికి, ఎస్ఐ సాయికుమార్‌ని ఆహ్వానించినట్లు గ్రామీణ వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, జిల్లా బాడీ సభ్యులు జెడి మూర్తి, ముస్లిం మైనార్టీస్ అధ్యక్షులు ఎస్.కె.ఆసన్, సీనియర్ ప్రాక్టీషనర్ గోపి, ఆర్ఎంపీడబ్ల్యూఏ, బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతమ్, బోనకల్ కార్యదర్శి పి.బాలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు రూ.5వేలు విరాళం



బోనకల్ (ప్రభాతవార్త):

బోనకల్ మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ చేపట్టినటువంటి నిరవధిక సమ్మెకు మద్దతుగా వచ్చినటువంటి బోనకల్ మండలంలోని శ్రీ మణికంఠ లారీ ఆఫీస్ ట్రాన్స్‌ఫోర్ట్ ఎన్ఎస్ఆర్ చౌదరి పంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి పనులకు ప్రభుత్వం వారు మీకు మీ కోరికలు న్యాయపరమైనవని సంఘీభావం తెలుపుతూ ఆదివారం మధ్యాహ్నం భోజనాల ఖర్చులకు రూ.5వేలు డబ్బులు ఇచ్చారు. కావున వారికి పంచాయతీ కార్మికులు తరపున అభినందనాలు వారికి తెలియజేశారు.

# ఘనంగా ఎల్లమ్మ ముత్యాలమ్మ జాతర

బోనకల్ (ప్రభాతవార్త):



మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో డప్పు వాయిద్యాలతో వీధి వీధినా తిరుగుతూ వర్షాలు పడాలని మహిళలు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ దేవుని కొలువు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి వెంకన్న, మర్రి వెంకటేష్, జెట్టం వీరబాబు, సోమపొగు రమేష్, మంద యేసు, దొండపాటి వీరబాబు, కొమ్ము బూసి, జక్కుల జానకి రాములు, దువ్వల బిక్షం, ఆదూరి మనోజ్, గడ్డిపర్తి వెంకటేష్, ముత్తారపు దేవస్వామి, కొండ ముత్తారపు చందు, మహిళలు తదితరులు పాల్గొని ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు.




# దినేష్‌కు నివాళులు అర్పించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త**

గత సంవత్సరం ఔటర్‌రింగురోడ్డుపై జరిగిన ఘోర కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి ప్రథమ వర్ధంతిని ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శబరి గార్డెన్‌లో నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు కార్యక్రమానికి హాజరయి దినేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణాలు చేసే సమయంలో యువత తమ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారితో పాటు మొత్తం కుటుంబం శోకసంద్రంలో మునగాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు, గాదరి కిషోర్,



విజయసింహారెడ్డి, రవి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, సారా శంకర్, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, మనోజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ బజార్ ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద బోనాల పండుగ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



బోనాల పండుగను పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలో ఉన్న ముదిరాజ్‌బజార్ ముత్యాలమ్మ గుడి వద్ద అంబాసత్రం వీధి ముదిరాజ్ 16 రంగనాయకుల గుట్ట సాయిబాబా గుడి , తాతగుడి సెంటర్‌ల నుండి ఈ మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి భక్తి శ్రద్దలతో జాతర నిర్వహించారు. వర్షాలు మంచిగా కురవాలని, భద్రాచలం పట్టణం, తెలంగాణ రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని, అమ్మవారిని కోరుకున్నారు. ఈ జాతర నిర్వహించిన వారిలో చామకూరి ధనలక్ష్మి, నెర్రిబోయిన భారతి, పాండువుల కళావతి, బండారి యశోద, ఎల్. రమాదేవి, గుర్రల దుర్గాభవాని, కుకునూరు పద్మ, అన్నెబోయిన ఉమా, వేటగాని మాధవిలత, చుక్కా భాగ్యజ్యోతి, పోచంపల్లి రాణి, గాదినా పోయిన యశోద, పోతురాజు సుజాత, పోతురాజు లక్ష్మి, కిరాలి మేరీ, బండారు సావిత్రి, కవిత, తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను, గురుకులాలతో సమానంగా అభివృద్ధి చేయాలి -టీఎస్‌యూటిఎఫ్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలో అత్యధిక గిరిజన విద్యార్థులకు విద్యను అందిస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాలలను, గురుకులాలతో సమానంగా అభివృద్ధి చేయాలని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘాల సదస్సు డిమాండ్ చేసింది. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సదస్సు, స్థానిక రాఘవ నిలయంలో జీ.వీ.నాగమల్లేశ్వరరావు, బీ.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేక పరిరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హత గల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు కృషి చేస్తానని హామీ ఇచారు. టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ .. పీఆర్‌సీ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యారంగం అభివృద్ధి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.




# 4వ రోజుకు చేరిన సమ్మె స్థంభించిన పారిశుద్ధ్య పనులు

**నార్కట్‌పల్లి, జులై 9 ప్రభాతవార్త**



తమ ఉద్యోగాల రెగ్యులరైజేషన్‌కోసం డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరుకుంది. గ్రామాలలో ఎక్కడిక్కడే పారిశుద్ధ్య పనులు స్థంభించి పోయాయి. గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యా ్ణలయం ముందు చేపట్టిన సమ్మె శిబిరంలో జిల్లా జేఏసి కన్వీనర్ కొండ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. సమ్మె పాల్గొన్న సిబ్బంది పట్ల నల్లగొండ ఎమ్మెల్యే చులకనగా చూసి సమ్మెను నిర్వీర్యం చేయడానికి ప్రయత్ని స్తున్నారని, వీరి బదులు కొత్తవారిని పెట్టి పని చేయించాలని చెప్పడము అమానుషమని, గౌరవమైన పదవిలో ఉండి పి చేసుకునే వారి పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు గౌరవప్రదంగా లేవని , ఆయన వ్యాఖ్యలను జేఏసి తరఫున ఖండిస్తున్నామని అన్నారు. 4వ రోజుకు సమ్మె చేరుకున్న నేపథ్యంలో సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి సమ్మెను ఆపడానికి విపల యత్నాలు చేస్తు ఆనరు కానీ జేఏసిని పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని, ప్రత్యామ్నాయ యత్నాలు చేస్తే ఊరుకోమని సమ్మెను మరంత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. కనస వేతనం, అర్హత కలిగిన వారికి సహాయ కార్యదర్శులగా నియామకం, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా 10 లక్షలు , ఉద్యోగ భద్రత అమలు చేసి ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేదాకా పోరడుతామని ఆయన అన్నారు. సమ్మెలో అన్ని గ్రామాల పంచాయితీ సిబ్బంది, జిల్లా నాయకులు, మండలి నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్‌పీ కార్యాలయం ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త. జూలై 9:**

హాలియా మున్సిపాలిటీలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని అదివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇన్‌చార్జ్ పంబాల అనిల్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయో ఎన్ని కల్లో బహుజన సమాజ్ ఖపర్టీని ఖసగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, కవులు, కళాకారులు, మేదావులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తప్ప కుండా అదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీలోకి సాయిప్రతాప్ నగర్‌కు చెందిన పోగుల సైదిరెడ్డి, దాసరి వినోద్‌లు పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండుకా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్య నారాయణరాజు, ఉపాధ్యాక్షులు బతుత్ల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, రమావత్ రమేస్, రేపాక నర్సింహా, కొమ్ము రమేష్, జిలాన మధు, అంబగోతు శివనాయక్, చరక శివకుమార్, బైరాగి విజయ, ఏర్పుల



గోవిందమ్మ, సంజునాయక్, వలికి సుధాకర్, అదిమళ్ల సత్యనారాయణ, మేదరి శేఖర్, ఏర్పుల నాగరాజు, సింగర్ రమేష్, యడవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

**నిడమనూరు, జూలై 9 ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఎసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప ్త సమ్మె మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె ఆదివారం నాలుగవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాములు, జాయింట్ కార్యదర్శి పుల్లయ్య, కోశాధికారి విజయ్, నరసింహా, రామలింగయ్య, క్రాంతి, శ్రీను, శివ, లింగయ్య, వెంకటమ్మ, సైదమ్మ, భాగ్యమ ్మ తదితరులు పాల్గొన్నారు.



# జూలూరుపాడులో బోనాల సందడి

**- బోనమెత్తిన యువత**

*జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త:*



ఆషాడమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు మండలంలో ప్రజలు బోనమెత్తారు. జూలూరుపాడులో మహిళలు యువతులు భక్తిశ్రద్ధలతో బోనాన్ని నెత్తిన పెట్టుకొని రామాలయం నుంచి పురవీధుల మీదుగా పాపకొల్లు రోడ్డులో ఉన్న కోటమైసమ్మ ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం కోట మైసమ్మకు బోనాలు సమర్పించారు. ప్రతీ ఏటా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారిని కొలుస్తూ ఆషాడమాసంలో బోనాలు ఎత్తే ఆనవాయితీలో భాగంగానే బోనమెత్తిన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు చల్లంగా ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. కొందరు భక్తులు కోరిన కోర్కెలు తీరడంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి నేరెళ్ల కుంట శ్రీనివాసరావు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభానికి భకునతలు మన్నే ఉదయభాస్కర్ పద్మ, తాతా చంద్రశేఖర్ వాణి దంపతులు ఇత్తడి తాపడం చేయించారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 9 - ప్రభాతవార్త:*



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీవోనంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును ఆదివారం కలిశారు. వినతి పత్రాన్ని అందించారు. అందరికీ వైద్య సౌకర్యం కల్పించాలని, పండుగ పూట డ్యూటీ చేస్తే మూడు మస్టర్లు ఇవ్వాలని, ఆదివారం డ్యూటీ చేసే వారికి వేతనంతో కూడిన సెలవలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను వారికి కేటాయించాలని కోరారు. ఈ విషయం సీఎండీ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి యాకయ్య, రాసూరి శంకర్, బావు సతీష్, అనీల్, బాసబోయిన రవి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాటం వల్లనే అత్యాధునిక ఆటో బ్లడ్ శాంపిల్ అనలైజర్ ఏర్పాటు

*కొత్తగూడెం టౌన్, జూలై 9 - ప్రభాతవార్త:*



సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో గత రెండు సంవత్సరాలుగా లేబరేటరీలో మొరాయిస్తున్న బ్లడ్ శ్యాంపిల్ అనలైజర్ వల్ల రోగులు రోగ నిర్ధారణ కాక, బయట బ్లడ్ టెస్టులకు అధిక ఫీజులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతుండటంతో ఏఐటీ యూసీ పలు మార్లు ఆందోళనలు చేసి పలు వినతి పత్రాలను డైరెక్టర్‌కు పాకు సమర్పించారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ ఎంతో అత్యాధునిక సౌకర్యాలు స్టాండర్డ్స్ కలిగిన వేగవంతంగా రిపోర్టులు ఇచ్చే బ్లడ్ శాంపిల్ ఆటో అనలైజర్‌ను కొని లాబరేటరీలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్‌ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగా వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా శాఖ ఏర్పాటు

**- జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ వెంకటేష్**

*కొత్తగూడెం టౌన్, జూలై 9 - ప్రభాతవార్త:*





జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఎన్నికల ఇంచార్జి రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, గౌరవ అతిథి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలోజు రాంమూర్తి, ఈసీ మెంబర్ కోటగిరి సతీష్‌గౌడ్‌లు పాల్గొని జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ వెంకటేష్, ఉపాధ్యక్ష/డిగా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా యాకూబ్‌పాషా, ప్రచార కార్యదర్శిబా బానోత్ మనోజ్, కొండపల్లి రాకేష్, పెనుబల్లిసాగర్, చాపా భాను ప్రకాష్, ఈసీ మెంబర్‌గా గుగులోత్ నవీన్‌లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రమేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు అజ్మీరా దేవీసింగ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# బోనమెత్తిన యువత

*చంద్రుగొండ, జూలై 9 - ప్రభాతవార్త:*



ఆషాడమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని మహిళలు బోనం ఎత్తారు. మహిళలు యువతులు పిల్లలు భక్తిశ్రద్ధలతో బోనాన్ని నెత్తిన పెట్టుకొని పురవీధుల మీదుగా చెరువు కట్టపై ఉన్న అమ్మోరు ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి బోనాలు సమర్పించారు. ప్రతీ ఏటా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారిని కొలుస్తూ ఆషాడమాసంలో బోనాలు ఎత్తే ఆనవాయితీలో భాగంగానే బోనమెత్తి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు చల్లంగా ఉండాలని ప్రజలంతా సఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారికే పట్టం కట్టాలి

**- యువత రాజకీయాల్లోకి రావాలి: కామేష్**

*కొత్తగూడెం, జూలై 9 - ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం బూడిగడ్డ బస్తీ 2వ వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే స్థానికుడిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావాలని 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో అవినీతి పేరుకుపోయిందని, దాన్ని అంతమొందించాలంటే యువత ద్వారానే సాధ్యమన్నారు. ఎన్నికలకు ఆరు నెలలు ముందు డబ్బు సంచులతో ఊళ్లలో మకాంలు వేసి ఓట్లకు డబ్బు పంపిణీ చేసి పబ్బండ గడుపుకుంటున్నారని, అటువంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, పోలె కనకరాజు, మాలోత్ పూర్ణ పాల్గొన్నారు.






# సింగరేణిలో ప్రశాంతంగా టీఅండ్ఎస్ గ్రేడ్ డీ పోస్టుల రాత పరీక్ష

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 9 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో జూనియర్ కెమిస్ట్, జూనియర్ టెక్నికల్ ఇన్‌స్పెక్టర్ టీ అండ్ ఎస్ గ్రేడ్ డీ పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. ఆదివారం స్థానిక మహిళా జూనియర్ కళాశాలలో ఈ పరీక్ష జరిగింది. మొత్తం 20 పోస్టులకు 492 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 426 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, డీజీఎం విజిలెనన్స్ వీఎన్‌వీఎస్ఆర్ శాస్త్రీ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# లావుడ్యా శాంతి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



*జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త:*

ఇటీవల తుపాకి కాల్పులో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన లావుడ్యా శాంతి కుటుంబాన్ని వ్యవసాయ శాస్త్రవేత్త ఫనేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్‌లు ఆదివారం పరామర్శించారు. మండలంలోని భోజ్యాతండాకు చెందిన శాంతి ఇటీవల నాటు తుపాకీ తూటాకు తీవ్రంగా గాయపడగా హైదరాబాద్‌లోని ఉస్మానియా స్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చారు. తనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు ఆమెను పరామర్శించి తమవంతు సాయంగా రూ.5 వేలు ఆర్థిక అందించి అందించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా కిషన్ లాల్, మాలోత్ గన్యా నాయక్, ధరంసోత్ స్వామి నాయక్, వాంకుడోత్ కిషన్ నాయక్, బదావత్ తావుర్యా నాయక్, హాతీరాం నాయక్‌లు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, జూలై 9 - ప్రభాతవార్త:*

సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగనుందని డీఆర్‌వో అశోక చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అన్ని శాఖల అధికారులు ఈ గ్రీవెన్స్‌కు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

# కంటికి రెప్పలా కార్మికులను కాపాడుకుంటా

**-మణుగూరు కాలరీస్ కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ అండ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :

అన్ని రకాల కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని, కంటికి రెప్పలా కార్మికులను కాపాడుకుంటానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ఆవరణలో జరిగిన మణుగూరు కాలరీస్ కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ అండ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపాతి అన్నారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం కార్మికులకు యూనిఫామ్‌ను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సింగరేణి ఓబీ కాంట్రాక్టు కార్మికులు, కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు లయన్ కముజు చంద్రమోహన్ పుట్టిన రోజు సందర్భంగా నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, పిల్లారిశెట్టి హరిబాబు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, గంటా రాధ, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, వి.కృష్ణమోహన్, ప్రకాష్, భూక్య ప్రసాద్, వెంకట్, ఆదిత్య, వి.నాగేశ్వరరావు, గాజుల శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమేష్, బాలవెలుగు నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓసీ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు ఏఐటీయూసీ నూతన ఫిట్ కమిటీని శనివారం రాత్రి పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, వైస్ ప్రసిడెంట్ బి.వీరాస్వామి, ట్రెజరర్ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, ఎస్‌కే సుభానీ తదితరులు పాల్గొన్నారు.

## 10వ సారి రక్తదానం చేసిన బబ్బు రాయుడు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ వ ు ం ో న ా రి ఆపద్భాంధవుడిగా అవతారం ఎత్తాడు. అర్ధరాత్రి క్తదానం చేసి డెంగ్యూ జ్వరంతో రక్తకణాలు పూర్తి స్థాయిలో కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పెంకేదారుగా అనే వ్యక్తికి బీ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. అర్ధరాత్రి రక్తం ఇవ్వడానికి ఎవరు రాని క్రమంలో బి పాజిటివ్ రక్తం గల వ్యక్తుల పేర్లను సంపాదించారు. ఎవ్వరూ కూడా సరైన విధంగా స్పందించకపోవడంతో పలు బ్లెడ్ ఫౌండేషన్ ఫౌండేషన్ అధ్యక్షులను సంప్రదించగా అందులో మనం ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరిపల్లి నాగరాజుని సంప్రదించగా వెంటనే స్పందించిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరిపల్లి నాగరాజు వారి ఫౌండేషన్ సభ్యుడు అయిన బబ్బు, రాయుడిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తం ఇవ్వాలని అడగగా క్షణం కూడా ఆలోచించకుండా వర్షంలో సైతం వచ్చి రక్తదానం చేసి ఆపద్భాంధవుడిగా నిలిచాడు. నేను రక్తదానం చేయడం 10వ సారి అని నేను రక్తదానం చేసిన 10 సార్లలో అర్ధరాత్రే ఇచ్చానని తెలిపారు. అర్ధరాత్రి రక్తదానం చేసిన మనం ఫౌండేషన్ సభ్యుడు, యువ కెరటం, మన్యం న్యూస్ రిపోర్టర్ బబ్బు రాయుడికి దారుగా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలుపగా మండల ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, గ్రామస్తులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

## టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**


మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మహిళలు, వృద్దులతోపాటు గ్రామీణ పట్టణ ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు చేసినట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు సీనియర్ సిటీజన్ కోసం తొలి సారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందన్నారు. గతంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లుబాటు అయ్యేదని ప్రయానికుల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. టీ-9 టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లోనూ ప్రయాణం చేసే వెసులుబాటు టీఎస్ ఆర్టీసీ కల్పించిందన్నారు. రూ.100 చెల్లించి ఈ టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో రూ.20 కాంబీ టికెట్‌తో ఎక్స్‌ప్రెస్‌లోనూ ప్రయాణం చేయవచ్చన్నారు. తిరుగు ప్రయాణంలో మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.20 కాంబీ టికెట్ వర్తిస్తుందని ఆయన తెలిపారు.

## బాలవెలుగుకు బియ్యం వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు వేద శ్రీనివాసరావు కళ్యాణిలత దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం 3 క్వింటాళ్ల బియ్యం, ట్యూబ్ లైట్లు అందజేశారు. టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఎండీ నాసర్‌పాషా, ఎస్.కుమారస్వామి, ఎండీ అమీనుద్దీన్, ఎ.మంగిలాల్, వినయ్, షణ్ముఖ ఉపేంద్ర, పాఠశాల నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం సహాయ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని గాందీబొమ్మ సెంటర్ వద్ద పలువురు దాతల నుండి సేకరించిన దుస్తులను సుమారు 300ల మంది నిరుపేదల ఆదివాసీ పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురు ఇండ్లలో నిరూపయోగంగా పడి ఉన్న ఉన్న వస్తువులు/దుస్తులు/గిన్నెలు తదితరాలను ఈ విధంగా మన సంస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తే వారికి ఎంతో మేలు చేసిన వారమవుతామని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణారావు, మర్ల రాజా, గుదే సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల ప్రాణాలకు విలువ లేదా

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి**

చర్ల, ప్రభాతవార్త :

పంచాయతీ కార్మికులు మనుషులు కాదా ...? మా ప్రాణాలకు విలువ లేదా ..? అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు పనులు నిర్వహించేటప్పుడు ప్రమాదాలు జరిగి మరణించిన అనారోగ్యానిని గురై మరణించినా ఎటువంటి నష్టపరిహారం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురై మరణించిన పంచాయతీ కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా ఆదివారం చర్ల మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. అలాగే వివిధ కాలనీలలో ప్రధాన కాలనీలలో ప్రధాన కూడలిలో సభలు నిర్వహించి పంచాయతీ కార్మికుల న్యాయమైన సమ్మెకు వ్యాపారులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేసేంతవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని సమ్మె వల్ల తాత్కాలికంగా ప్రజలకు కొంత ఇబ్బంది కలిగిన కార్మికుల యొక్క సంక్షేమం బాగుంటేనే భవిష్యత్తులో మరింత పట్టుదలతోటి అంకిత భావంతో కార్మికులు, పారిశుద్ధ్య సేవలు అందిస్తారని ప్రజలు గుర్తించాలని సీఐటీయూ విజ్ఞప్తి చేసింది. పోటీ కార్మికులను పెట్టే అధికారుల చర్యలు విమరించుకోవలని లేకపోతే తీవ్రస్థాయిలో ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు టీ.కృష్ణ, మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, గణేష్, ఆటో యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్షులు పామర్ బాలాజీ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మచ్చా రామారావు, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు కళ్యాణ్, విజయ్, సంతోషమ్మ, ప్రేమ్, కల్లూరి నరసింహారావు, ప్రసాద్, కృపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు

చర్ల, ప్రభాతవార్త :

ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జీ.జనార్ధన్‌రెడ్డి అసిస్టెంట్ కమీషనర్ జీ.గణేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య ఆధ్వర్యంలో చర్ల మండలంలోని తిప్పాపురం, కంజిపాడు అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని 2000 ఇప్ప పువ్వు పానకంను ధ్వసం చేశారు. ఈ దాడులలో హైద్రాబాద్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ సీఐ లతీఫ్, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీ.ఐ సర్వేశ్వర్, కొత్తగూడెం టాస్క్‌ఫోర్ట్ సీఐ నాగేశ్వరరావు, చర్ల సీఐ అశోక్, ఎస్సై చంద్రశేఖర్, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శి

**-పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆరోపణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గాదె ప్రసాదరెడ్డి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని, వేలంపాటల ద్వారా వచ్చిన సొమ్ములో కొంతమేరకు నిధులను ఆయన దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడ్డాడని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆరోపించారు. సర్పంచ్ మౌకిక ఆదేశాల మేరకే పంచాయతీ నిధులు ఖర్చు పెట్టామని కార్యదర్శి ప్రసాదరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. కార్యదర్శి చేసిన అవినీతిపై డీపీవో ఆదేశాల మేరకు డీపీఎల్‌పీవో విచారణకు వచ్చారని, విచారణలో నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయ్యిందని దుర్వినియోగం చేసిన కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని, ఉన్నతాధికారులు తమకు తెలిపారని ఆమె అన్నారు. కార్యదర్శిపై వచ్చిన ఆరోపణల విషయమై పాత్రికేయులకు ఇచ్చిన ఆయన వివరణలో ఎటువంటి నిజం లేదని అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, పంచాయతీ నిధులను గ్రామపంచాయతీ ఖాతాలలో జమ చేసిన తరువాత తీర్మానం ప్రకారం పంచాయతీ నిధులు వాడాలని, అలా కాకుండా పంచాయతీ నిధులు ఖర్చు పెట్టడం చట్టరీత్యా నేరమని ఆమె అన్నారు. అవినీతికి పాల్పడిన కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

స్మగ్లర్ల ఎత్తులకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పోలీసులు అడ్డుకట్ట వేశారు. ఆదివారం భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న మూడు కార్లను ఆపి వాహనదారులను ఆరా తీశారు. పొంతన లేని సమాధానం చెప్పడంతో వాహనాలు తనిఖీలు చేయగా కార్లలో నిషేధిత గంజాయి ఉండటాన్ని గమనించారు. వెంటనే కార్ల, కారులోని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వారిని విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి హైద్రాబాద్‌కు మూడు కార్లలో గంజాయిని తరలిస్తున్నారని, పట్టుబడిన గంజాయి 55 కేజీల ఉందని, దీని విలువ రూ.5లక్షలు ఉంటుందని వివరించారు. గంజాయితో పాటు మూడు కార్లను సీజ్ చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

## వాటర్ ప్లాంట్ సముదాయాన్ని ప్రారంభించిన విజయ్‌గాంధీ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామపంచాయతీలోని స్థానిక నివాసులు, యువకులు పొదెం సుధాకర్ (ప్రేమ్) నూతనంగా నిర్మించుకోబడిన నీటి సరఫరాకు సంబంధించిన వాటర్ ప్లాంట్ సముదాయాన్ని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు వర్సా లక్ష్మయ్య, జారే లక్ష్మయ్య, బొల్లి రామకృష్ణ, పూసం పాపారావు, భూక్యా నాగేశ్వర్లు, భూక్యా ప్రసాద్, ధరావత్ పులిసింగ్, కొర్సా వెంకట్, ముర్రం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీయం పాదయాత్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలి

**-భద్రాచలంకు పోలవరం ముంపు లేకుండా ప్రత్నామ్నాయం చూడాలి**

**-రెండవరోజు పాదయాత్రను ప్రారంభించిన సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



రెండు రోజుల పాటు సీపీయం పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రతోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని పోలవరం ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని రక్షించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ముంపు కాలనీలలో సీపీయం పట్టణ కమిటీ చేపట్టిన రెండవరోజు పాదయాత్రను జిల్లా కార్యదర్శి కనకయ్య ప్రారంభించారు. భద్రాచలం పట్టణానికి పోలవరం ముంపు ప్రమాదం ఉందని 2007 సంవత్సరంలోనే సీపీయం పార్టీ హెచ్చరించిందని, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి ముంపు లేని ప్రత్యామ్నాయంతో నిర్మించాలని ఆనాడే ఉమ్మడి నియోజకవర్గంలోని ఇప్పూరు నుండి పోలవరం వరకు 650 కిలీమీటర్ల పాదయాత్ర చేసిన చరిత్ర సీపీఎంకు ఉందన్నారు. నిత్యం రామ జపం చేస్తున్న బిజేపీ దక్షిణాయోధ్య రాముడు మునుగుతుంటే పట్టించుకోదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం పట్ల వివక్షత చూపుతోందని అన్నారు. తక్షణమే కేసిఆర్ ప్రకటించిన రూ.1000కోట్లు మంజూరు చేయాలని, గోదావరి కరకట్ట ఎత్తు పెంచి పొడిగించే దానికి నిదులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం సొసైటీ ఛైర్మన్ అబ్బినేని శ్రీనివాస్ పాదయాత్ర చేస్తున్న సీపీయం శ్రేణులకు సంఘీభావం, మద్దతు తెలియజేశారు. చెత్త డంపింగ్‌యార్డ్‌ను పాదయాత్ర బృందం పరిశీలించారు. రామాలయంకు ఆనుకొని ఉన్న చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని, డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న వాసన, పొగ బూడిదతో రామాలయం చుట్టుపక్కల ప్రజలకు తీవ్ర అస్వస్థత ఏర్పడుతుందని అనారోగ్యాలకు గురువుతున్నారని ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విస్తా కాంప్లెక్స్ కరకట్ట స్లూయిజ్‌లను పరిశీలించారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలకు విస్తా కాంప్లెక్స్‌లోని షాపులు అన్ని పూర్తిగా మునిగి పోయి తీవ్ర నష్టం వాటిల్లినా ప్రభుత్వం ఒక్క పైసా కూడా నష్టపరిహారం ఇవ్వలేదని తమ ఆవేదనను సీపీయం శ్రేణులకు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సీపీయం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతోనే ప్రతి ఏటా విస్తా కాంప్లెక్స్ ముంపుకు గురవుతుందని అన్నారు. గంలో ఈ ప్రాంతంలో గెలిచిన సీపీయం ప్రజా శాసనసభ్యులు వరదల సమయంలో ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తూ ప్రజలకు అండగా నిలిచేవారని, నేడు భద్రాచలం నియోజకవర్గంలో ఆ పరిస్థితి లేదని గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలను పట్టించుకునే పరిస్థితి కొరవడిందని అన్నారు. సీపీయం చేస్తున్న పాదయాత్రకు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి సభ్యులు తిరుమలరావు, కార్పెంటర్ యూనియన్ నాయకులు శ్రీనివాసచారి, బుద్ధుజు శ్రీను, అప్పారి రాము, మిడ్ డే మీల్స్ కమిటీ సభ్యులు పిలకా శివకుమారి, సీహెచ్ రమాదేవి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, సుశీల గ్రామదీపికల సంఘం నాయకులు యశోద, కళావతి, శాంతినగర్ నివాసులు కొర్లపాటి రాము, పోటు వెంకటేశ్వరరావులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. రెండో పాదయాత్రలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, ఎం.రేణుక, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ళ లీలావతి, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కృషి ఆదర్శనీయం

**-సీఎస్ఐ నూతన పాఠశాల భవన ప్రారంభోత్సవంలో పలువురు వక్తలు**

**-పూర్వ విద్యార్థులచే నిర్మించిన దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాల భవనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల ప్రాథమిక విద్య అగమ్యగోచరంగా తయారైంది. దీంతో స్పందించిన ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సీఎస్ఐ పాఠశాల ఆవరణలో సుమారు రూ.10లక్షలు వెచ్చించి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. అట్టి భవన ప్రారంభోత్సవం ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలో జరిగింది. తొలుత ప్రజాప్రతినిధులు, వివిధ అదికారులు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు బెలూన్‌లను పైకి వదిలి పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సీఎస్ఐ పాఠశాల హెచ్.ఎం యేసురత్నం అధ్యక్షతన జరిగిన పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ సభలో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, సీపీయం పార్టీ నాయకుడు యలమంచి రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తిలు మాట్లాడుతూ .. సీఎస్ఐ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి పాఠశాల నూతన భవనాన్ని నిర్మించడం అభినందనీయమని ఎంతోమందికి వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన దుమ్ముగూడెంలోని సీఎస్ఐ పాఠశాలకు పూర్వ వైభవం వచ్చేలా ప్రధానోపాధ్యాయునితో పాటు గ్రామస్తులు కృషి చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపించి పాఠశాల అభివృద్ధి దోహదం పడాలని వారు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు మాట్లాడుతూ .. పాఠశాలకు అవసరమైన కిచెన్ షెడ్‌ను దుమ్ముగూడెం ఎంపీపీ, జడ్పీటీసీ పలువురు అధికారులతో సహాయంతో నిర్మిస్తామని సభ ముఖంగా హామీ ఇచ్చారు. పాఠశాల నిర్మాణానికి సహకరించిన పూర్వ విద్యార్థులందరికి ప్రత్యేక కృతజ్ఞతలను పూర్వ విద్యార్థులు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.డీ.జానిపాషా, సూర్యప్రకాష్ (రాము), యామాని షణ్ముఖరావు, భాగ్యలక్ష్మి, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి మున్ముందు తమ సహాయ సహకారాలు అందిస్తామని గ్రామస్తులకు వారు హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులు చేసిన కృషిని గ్రామపెద్దలతో పాటు అందరూ అభినందించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో, దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎస్‌సీలో ఉత్తమమార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మెమోంటోలను బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు, పలువురు ప్రజాప్రతినిధులు, దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం అపకా శంకర్, దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం మిషన్ భగీరథ అవినీతిలో మీ వాటా ఎంత

ప్రదాని మోడిని ప్రశ్నించిన బలరాం బెల్లయ్య



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

9సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అవినీతి జరుతుందని బిజెపి రాష్ట్రనాయకత్వంతో పాటు సాక్షాత్తు దేశ ప్రదానికి కూడా 10సార్లు ఈఅవినీతిపై మాట్లాడారు. కాని అచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇంకా అత్తుకుని ఉంటున్నారని మోడి వరంగల్ సభ కేవలం బిఅర్‌ఎస్‌ను బలోపేతం చెయ్యడం కోసమే వచ్చినట్లుగా ఉందని కెసిఅర్ అవినీతిలో అసలు మీ వాటా ఎంత అని కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్, టిపిసిసి అదివాసీ చైర్మన్ బెల్లయ్యనాయక్ లు ప్రశ్నించారు. అదివారం బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాళేశ్వరం బిఅర్ఎస్ ప్రభుత్వంకు ఎటియం అని చెప్పింది మీరే జైలు గదులు సిద్దంగా ఉందని చెప్పింది మీరే, కేంద్రంలో అదికారంలో ఉంది కూడా మీరే అలాంటప్పుడు ఇప్పటివరకు ఎందుకు అవినీతిని బయటపెట్టలేదు అంటే ఇందులో మీ బాగస్వామ్యం ఉంది బకాబట్టే ఏలాంటి చర్యలకు సిద్దంగాలేరు. దీంతోనే అర్దంచేసుకోవచ్చు బిజెపి బిఅర్ఎస్ బందంను తెలంగాణాలో బిఅర్‌ఎస్‌ను బలోపేతం చెయ్యడంలోనే బిజెపి నిమగ్నమైందని అందులో బాగమే కిషన్ రెడ్డికి అద్యక్ష పదవి ఇచ్చారని అన్నారు. మిషన్ భగిరథ, మిషన్ కాకతీయలో కెసిఅర్ వేలకోట్లు దోచుకున్నాడని చెప్పేది మీరే కాని ఏమి అనరు, ఎన్నికలకు కెసిఅర్ ఎన్నికోట్లు ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో సుసోడియా అరెస్ట్ చేశారు కాని సూతద్రారులైన కెజ్రీవాల్ జోలికిపోరు అట్లనే కవితజోలికి కూడా పోరు కవితను అరెస్ట్‌చేసినట్లుగా హడావుడి చేశారు కాని బిజెపికి బిఅర్ఎస్ బి టీంగా ఉండటం వల్లనే కవిత జోలికి పోలేదని ఇక బిజెపి కిషన్ రెడ్డి నాయకత్వంలో బిఅర్‌ఎస్‌ను ఏ విదంగా బలపడేటట్లు చెయ్యడం కోసమే తప్ప మరోటి లేదని వరంగల్ సభ ద్వారా మరోసారి ప్రజలకు అర్ధమైందని అన్నారు. వరంగల్ సభలో గిరిజనులకు అవమానం జరిగిందని గిరిజనుల కోసం నిరంతరం పోరాడిన పోరాడుతున్న రవిదంర్ నాయక్‌ను ఎందుకు వేదికపైకి అహ్వానించలేదన్నారు. కెసిఅర్ చల్లంగా ఉండాలని కోరుకునే కిషన్‌రెడ్డి ప్రేమేందర్‌రెడ్డిల తోనే సభ నడిచిందని రాజేందందర్ మాటల్లో పసలేదని అన్నారు. విభజన చట్టాలనను గాలి వదిలేసి తెలంగాణ ప్రజలను అవమాన పర్చారని అన్నారు. విభజన హామీ ప్రకారం అప్పటిప్రదాని మన్మోహన్‌సింగ్ ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చెయ్యాలని సూచించడం జరిగిందని కాని ప్రదాని నరేంద్రమోడి చివరికి ఈ రైల్వే కోచ్ ప్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకు పోతే ఈ బిఅర్ఎస్ ఎంపిలు ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. కవితను అరెస్టు చెయ్యలేదు అంటేనే బిజెపి బిఅర్ఎస్ బందం ఎంత దృడంగా ఉందో అర్దం చేసుకోవచ్చునని ప్రజలు కూడా బిజెపిని బిఅర్‌ఎస్‌ను ఒకటిగానే చూస్తున్నారని, ఎందుకంటే అవినీతి జరిందగని గగ్గోలు పెట్టిన బిజెపి ఎందుకు దానిపై విచారణ జరపటంలేదో అంటే ఈఇద్దరి బదం ఎంత గట్టిగా ఉందో తెలుస్తుంది. అందువల్లనే బిజెపిలోకి పోవడానికి దరఖాస్తుచేసుకునే వారే లేరు అంటే పరిస్థితిని అర్దం చేసుకోచ్చు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని దీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను వీడినవారు తిరిగి రావాలని ఇతరపార్టీకు చెందినవారు కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అద్యక్షుడు తోటవెంకన్న, ఓబిసి జిల్లాఅద్యక్షుడు మేకలవీరన్న, మాజీ జడ్‌పిటిసి హెచ్ వెంటేశ్వర్లు, కిసాన్ సెల్ స్టేట్ కోఅర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్, హరినాయక్ , నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, ఎండిహరుణ్, విజయ, కరుణాకర్, భరత్‌నాయక్ , అరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## పర్యవేక్షణ అధికారి గుప్పిట్లో సర్కిల్ I కార్యాలయం

ఆధార్ సెంటర్ బదిలీకి పరోక్షంగా అడ్డుపడుతున్న అధికారి

ఆఫీస్ సమస్యలు గాలికి వదిలేసి నిద్రమత్తులో అధికారి

సమస్యలను పట్టించుకోని అధికారితో డీసీకి తిప్పలు

అధికారిపై అసహనం వ్యక్తం చేస్తున్న సిబ్బంది

అధికారికి సహకరిస్తున్న ఉన్నతాధికారి ఎవరు




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని బల్దియాలోని ఓ ఉన్నతాధికారి సహకారంతో కాశిబుగ్గ సర్కిల్ 1 మున్సిపల్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి (సూపర్డెంట్) కార్యాలయాన్ని గుప్పెట్లో పెట్టుకొని నియంతల ప్రవర్తిస్తూ తనకు సహకరించని సిబ్బందికి చుక్కలు చూపిస్తూ కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా విధి నిర్వాహణలోనే నిద్రపోతూ తానే ఆఫీసుకు ఉన్నతాధికారిలా విధి నిర్వాహణలో సిబ్బందిపై అనవసర పెత్తనం చెలాయిస్తూ తనవారికి అన్ని విధాలుగా సహకరిస్తూ పక్షపాతం చూపిస్తున్నారని అంతే కాకుండా సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం చూపకుండా అడ్డుపడుతూ సర్కిల్ డిప్యూటి కమీషనర్‌ను పలుమార్లు పక్క ద్రోవ పట్టించి పరిస్థితులను సిబ్బందితో కలిసి తనకు అనుకూలంగా మార్చుకొని తనకు సంబంధించిన వారికే పనులు చేయిస్తూ కొంత మంది సిబ్బందితో కలిసి డిప్యూటి కమీషనర్ కూడా లేక్కచేయడం లేదని బహిరంగంగా చెప్పుకుంటున్నారని ఈ క్రమంలోనే గత సంవత్సరం 6-1-2022 అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపాల్ ఐఏఎస్ అధికారి ఆధార్ సెంటర్ పీఈసీ వరంగల్ పోచమ్మమైదాన్ వార్డు నెంబర్ 7 బదిలీ కొరకై ప్రోసీడింగ్ కాపిని అప్పటి మున్సిపల్ కమీషనర్ పి.ప్రావీణ్యకు నివేదికను పంపించిన విషయం తెలిసిందే. సదరు బాధజతుడు ఈ విషయంపై నెలల తరబడి సర్కిల్ ఆఫీసులోని పర్యవేక్షణ అధికారుతో పాటు సిబ్బందిని సమ్ప్రదించినప్పటికి ఆ అధికారిపై ఉన్నన అధికారులతో మాట్లాడి ఆధార్ సెంటర్‌ను బదిలీ చేయిస్తామని అప్పట్లో సిబ్బందికి కొంత ముడుపు కూడా సమర్పించడం జరిగిందని బాధితుడు చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈ సమస్యపై విసిగి వేసారిన బాదిథుడు చేసేది ఏమి లేక 8 నెలల క్రితం సర్కిల్ డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిని సంప్రదించి తన గోడును వెళ్లబుచ్చుకోగా అప్పటికే ఈ సమస్య నిర్వహణ అధికారి చేతిలో ఉన్నప్పటికి ఆయా శాఖల వారిని సంప్రదించాలని కాసేపు మన పరిధిలో లేదని ఈ విషయంపై లేనిపోని అపోహలు సృష్టించి డీసీనీ పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయగా విషయం తెలుసుకున్న ఆ ఉన్నతాధికారి సూపర్డెంట్‌పై మండిపడ్డారని సిబ్బంది మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ఈ సమస్యపై క్షుణ్ణంగా అధ్యాయనం చేసి జీహెచ్‌ఎంసి ఆఫీస్‌లోని ఓ ఉన్నతాధికారి సప్పందించిన తర్వాతే సర్కిల్ ఆర్‌వోతో అప్పటికి కమీషనర్‌కు సర్కిల్ కార్యాలయంలోని జనన మరణ ఆఫీసులోకి ఆధార్ సెంటర్ బదిలీకి అనుమతి



ఆమోదించామని రిపోర్టు ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆయన విజ్ఞప్తి మేరకు స్పందించిన అప్పటి ఇంచార్జి కమీషనర్ ప్రావీణ్య ఆధార్ సెంటర్ బదిలీకి ఆమోదించినట్లు సమాచారం. అయినప్పటికి ఏదో విధంగా ఆధార్ సెంటర్ బదిలీకి పరక్షంగా అడ్డుపడుతూ బల్దియాలోని ఓ ఉన్నతాధికారి సహకారంతో ఏదో విధంగా సమస్యలను సృష్టిస్తూ డిప్యూటి కమీషనర్‌కు కంటిమీద కునుకు లేకుండా ఒకరు ఇద్దరు సిబ్బందితో కలిసి డీసీనీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంతేకాకుండా కార్యాలయంలోకి మీడియాను కూడా అనుమతించవద్దని డీసీకి ఉచిత సలహాలు ఇస్తున్నాడని కార్యాలయమంతా కోడైకుస్తున్నది. ఇప్పటికీ 18 నెలలు గడిచిన తర్వాత ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ బాషాషేక్‌కు ఈ ఆధార్ సెంటర్ బదిలీ నివేదికను డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి పంపించినట్లు సమాచారం. ఇప్పటికైనా కమీషనర్ స్పందించి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ ఆధార్ సెంటర్ స్థానాన్ని బల్దియా వ్యాపార సముదాయలలో గాని సర్కిల్ కార్యాలయంలోని జనన మరణ ఆఫీసులో అధికారులు తెలిపిన విధంగా కారాయి చెల్లిస్తామని నా అభ్యర్ధను మన్నించి త్వరితగతిన ఆధార్ సెంటర్ బదిలీకి ఆమోదం తెలిపి న్యాయం చేయాలని సదరు బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## స్విమ్మింగ్‌ఫూల్‌ను ప్రారంభించిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త- హన్మకొండ:

వాకన్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెద్దమ్మ గడ్డలోని వాకర్స్ కలిసి వారి సమస్యలపై చర్చించి రెడ్డిపురం దగ్గరలోని స్విమ్మింగ్ ఫుల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై పనులను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. స్విమ్మింగ్ ఫుల్ కమిటీ బాధ్యులను సన్మానించారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, రవినాయక్, తోట వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు డా.కంజర్ల మనోజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మినారాయణ, సిమ్మింగ్ ఫూల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట వీరస్వామి, అధ్యక్షుడు డా.కంజర్ల మనోజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మినారాయణ, సిమ్మింగ్ ఫూల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట వీరస్వామి, అధ్యక్షుడు అంకది రాజేందర్, ప్రధాన కార్యదర్శి అముజాల మల్లేషం, ఉపాధ్యక్షులు బొంగు కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు

మహబూబాబాద్ రూరల్, జూలై9, ప్రభాతవార్త

ఎస్‌సిఈఆర్‌టి హైద్రాబాద్ వారి ఆదేశాల ప్రకారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. విద్యార్థుల్లో డ్రాయింగ్ నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1.సురక్షిత ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్‌పరికరాల ఉపయోగం. 2.పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై ప్రభుత్వ పాఠశాలల్లో 8నుండి 10తరగతులు చదివే విద్యార్థులు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఒక పాఠశాల నుండి ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందని కావున హైస్కూల్ ప్రధానోపాద్యాయులు ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌కు పంపాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు సెల్:9849598281 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ వెల్ఫేర్ సంఘం



మామునూర్ జూలై9 ప్రభాతవార్త:

మామునూర్ పోలీస్ బెటాలియన్ కు చెందిన 1990వ బ్యాచ్ వరంగల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు వరంగల్ బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట వెల్ఫేర్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. 1990వ బ్యాచ్ కు సంబంధించిన వెల్ఫేర్ వారికి, ఇతర పోలీస్ సంఘాలకు సమావేశాల కోసం కమిటీ హాల్ స్థలం కావాలని కోరాడం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇతర అధికారులతో చర్చించి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, అమీర్ పాషా, వెంకటేశ్వర్లు, బిక్షపతి, గోవర్ధన్, చంద్రమౌళి (డానియల్), శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన నీటిపై అవగాహన కార్యక్రమం



ఇల్లెందు, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి సంస్థలో నిర్వహిస్తున్న ఆజాదికా అమృత్ మహోత్సవం ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో ఆదివారం 122వ వారం కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రమైన,సురక్షితమైన నీటిపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనద్ మాట్లాడుతూ శుభ్రమైన, సురక్షితమైన నీరు తాగడం వలన ఎటువంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రతి మనిషి రోజుకు నాలుగు నుంచి 5 లీటర్ల నీరు తాగాలని, కాచి వడబోసి చల్లార్చిన నీరు తాగడం అలవాటు చేసుకోవాలన్నారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం కాకుండా పరిసర ప్రాంత ప్రజల కోసం కూడా శుభ్రమైన తాగునీరు అందించడం కోసం 6 ఆర్వో తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. ఉదోయగులకు అవగాహన పెంపొందించడం కోసం తాగునీటిపై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించి అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, ఎస్ఈ సివిల్ రవికుమార్, డీవైపీఎం శ్రీహరి, పిట్ కార్యదర్శి యాదగిరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల రక్షణ కేవలం గులాబి పార్టీతోనే సాధ్యమని మునుగోడు శాసనస సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కట్ట రమేష్‌తోపాటు 20కుటుంబాలవారు బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.అనంతరం పార్టీలో చేరివారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై,నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే అని భావించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో కట్ట నరసింహ,గంట సాత్విక్‌వ కట్ట గణేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, సర్పంచ్ మెందు ద్రౌపతమ్మ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు మోందు బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆకారపు రవి, జాల వెంకటేశ్వర్లు, జిల్లా ధరరాజ్, కట్ట సైదులు, ఎస్‌కె. జాంగిర్,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారే వ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు

## కాంగ్రెస్ నాయకులు

చండూరు రూరల్,9జులై,ప్రభాతవార్త:

పార్టీలు మారేవ్యక్తులకు పదవులు ఇవ్వవద్దు అని, పార్టీకోసం పనిచేసే కార్యకర్తల్లో గుర్తించి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచుకొండ సంజయ్,పన్నాల లింగయ్య అన్నారు.ఆదివారం స్థానిక గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో డబ్బులు ఆశించి పార్టీలు మారి వేరేవారికి పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సీనియర్లను విమర్శించడం సిగ్గుచేటన్నారు.నీతికి నిజాయితీకి మారుపేరు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి తనయురాలు పాల్వాయి స్రవంతి అని అన్నారు. ఆమె ఎన్నికలలో డబ్బులు తీసుకుందని వచ్చిన ఆరోపణల విషయంలో తాము దేవాలయాలలో ప్రమాణాలు చేయడానికి సిద్ధమని అన్నారు.ఎన్నికలలో పార్టీలు మారి,కాంగ్రెస్ పార్టీ గురించి ఎద్దేవా చేసినవారే ఇప్పుడు పార్టీలోకి వచ్చి అధ్యక్ష పదవులు ఆశిస్తున్నారని అన్నారు.ఇలాంటివారికింద మేము పనిచేయలేమన్నారు. పార్టీకోసం పనిచేసేవారికి మేము, మా సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 30సంవత్సరాల క్రితం పదవులు అమ్ముకుంటూ అంబాని,ఆదానిలను ఆస్తులలో మించేవారని అన్నారు.పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, స్రవంతి వద్ద పనులు చేయించుకుని ఇప్పుడు వారిని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఫోర్జరీ సంతకాలతో మండల పార్టీ అధ్యక్షుడు పదవి పొందాడని,అతను పార్టీలో చేరింది మే 30అయితే, మండల పదవికి ఎన్నిక అయ్యింది జనవరి 27లో అని తమ తగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు.

## మదర్సాలో సీతక్క జన్మదిన వేడుకలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క జన్మదిన వేడుకలను ఆదివారం ఇల్లెందు మండలం సుదిమళ్ల పంచాయతీలోని మదర్సా ఉర్దూ పాఠశాలలో ఘనం జరుపుకున్నారు. జేపీసీ చైర్మన్ పెండకట్ల యాకయ్యదొర ఆధ్వర్యంలో యాకయ్య యువసైన్యం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్‌కె జానీ, మండల నాయకులు పోశం వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవునూరి గణేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు వెంకటనారాయణలు మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ వారసత్వం, కొమరం భీం పోరాతత్వాన్ని పుణికి పుచ్చుకున్న అడవి తల్లి ముద్దుబిడ్డ ములుగు ఎమ్మెల్యే సీతక్క కరోనా కష్టకాలంలో ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి నాటి నుంచి నేటి వరకు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నారన్నారు. అక్క అంటే నేనున్నానే భరోసా ఇచ్చే వ్యక్తిగా ఉండటం అందరి అదృష్టంగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం బాలకృష్ణ, పొడుగు రాంబాబు, కొండూరి రాజు, చీమల నరేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళీమాత ఆలయంలో పూజలు చేసిన వెంకట్‌గౌడ్



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలోని పాత ఇల్లెందుల పాడులో ఉన్నటువంటి కాళీమాత దేవాలయం, ఇల్లెందు చెరువు కట్ట వద్ద ఉన్నటువంటి పెద్దమ్మతల్లి దేవాలయంలో ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆషాడ మాస బోనాల జాతరో పాల్గొని, కాళీమాత, పెద్దమ్మతల్లి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. పూజారులు వెంకట్‌గౌడ్‌ను ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బోనాల జాతరలో బోనాలతో వచ్చిన భక్తులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నియామకం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అనుబంద సంఘాల కమిటీల ప్రమాణస్వీకారం నర్సంపేటలో ఆదివారం జరిగింది. ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన ఎస్‌కె అహ్మద్ మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడంతో ఆయన కూడా నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ మైనారిటీలను ప్రోత్సహిస్తుందని, ఎంతో అభివృద్ధి చేసిందని, తనను మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని, తనకు ఈ పదవి ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పార్లమెంటు అధ్యక్షుడు రాంచందర్, ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీలకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఇల్లెందులో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలో ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ



వైభవంగా నిర్వహించారు. ఐదు, రెండు వార్డుల్లోని కాళీమాత బోనాల పండుగలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు బోనమెత్తి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలో అత్యంత వైభవంగా బోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, పట్టణం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, యలమందల వీణ, ఆయా వార్డుల కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు జెడ్పీ చైర్మన్ సంఘీభావం



ఇల్లెందు, ప్రభాతవార్త :

సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మె ఆదివారానికి నాలుగోరోజుకు చేరింది. ఇల్లెందు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పాల్గొని తన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన పట్టణాలకు ధీటుగా పల్లెలు పరిశుభ్రంగా ఉన్నాయంటే కేవలం గ్రామ పంచాయతీ సిబ్బంది కృషి ఫలితమేనని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేస్తూ వారికి కనీస వేతనం రూ.19 వేలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్ట పరిహారాన్ని చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు బానోత్ శారద, బొల్లి సూర్యం, చిల్లా శ్రీనివాస్, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల

చింతపల్లి,9జులై,ప్రభాతవార్త:

గొల్లపల్లి స్టేజి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గొల్లపల్లి గ్రామానికి చెందిన కదారి గణేష్,అలివేలు కుమారుడు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట కుంభం శ్రీశైలంగౌడ్, నక్కమోని పరమేష్, నక్కమోని శ్రీను, పెంటమల్ల రాజు, నక్కమోని సత్తారి, తదితరులు ఉన్నారు.

# మల్కారం నుండి ఎంఎల్ఏ మెచ్చా ప్రచారభేరి

*దమ్మపేటరూరల్,జులై 9 ప్రభాతవార్త :*

2024 అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండల కేంద్రంలోని మల్కారం,గుత్తావారిగూడెం నుండి శంఖారావం పూరించారు. గతంలో ఏ కార్యక్రమం చేపట్టినా సిద్ధాంత రీత్యా ఇక్కడి నుండే ప్రారంభించడంతో మంచి విజయాలను సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఎంఎల్ఏ గుర్తుచేసుకున్నారు. అందుకే మరలా అసెంబ్లీ ఎన్నికల ప్రచార భేరిని ఇక్కడినుండే ప్రారంభించాలని భావించినట్లు తెలిపారు. గుత్తారాజా ఇంటినుండి ఎందుకు ప్రారంభిస్తున్నారో అని కొందరు అనుమానం వ్యక్తం చేసినవారికి సమాధానంగా మండల కేంద్రానికి తూర్పు ఈశాన్యదిశగా ఈ గ్రామం ఉన్నందున, అందునా ఇక్కడి కార్యకర్తల కల్మషం లేని నిజాయితీ గల మనసున్న వారై ఉండటం



వలన ఇక్కడి నుండే తన ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలలను. పథకాలను ప్రజలకు తెలియపరిచేలా ప్రతికార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఇప్పటి వరకు అనేక సంక్షేమపథకాలను తెలంగాణ ప్రభుత్వం అందించిన సంగతి కార్యకర్తలకు తెలిసిందే ఐనప్పటికీ వాటిని ప్రతి ఇంటికి కరపత్రాల ద్వారా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఏమి కావాలో అడగకుండానే వరాలను అందించే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటే అని అన్నారు. సంక్షేమ పథకాలగురించి ప్రసంగాలు మొదలేస్తే సమయం చాలా పడుతుందని అన్నారు. ఈ అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రతిపక్ష పాత్రలో కొందరు వస్తున్నారు. ఎవరొచ్చినా పిట్టల్లా రాలిపోతారని కామెంట్ చేశారు. అదికార ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిలో గాలికి కొట్టుకుపోతారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ గాలి చూసి కాంగ్రెస్ నాయకుల్లో రైళ్ళు పరిగెడుతున్నాయన్నారు. లక్షల కోట్ల అభివృద్ది ముందు ఏ పార్టీఐన బలాదూర్ అంటూ ప్రసంగిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలలో నూతన జోష్ నింపారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ సర్పంచ్



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 9, ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం, మల్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సర్పంచ్ రూప్ సింగ్ తన అనుచరులతో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూప్ సింగ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరానని, పంచాయతీల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీలోనే జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దార మల్లి ఖార్జునరావు, గుప్తా రాజా, దొడ్డా రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, ధార యుగేందర్, కొనుసోగు రాము, తిరువీధుల జేమ్స్, అంకట ఉమా మహేశ్వరరావు మాజీ ఎంపీపీ అల్లం వెంకమ్మ, బుద్దా కోటేశ్వరరావు, రావూరి వీరయ్య, కాసాని మురళీ, బుద్దా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రత్నాకర్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 9, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని శ్రీరామ పురం గ్రామానికి చెందిన నున్నా రత్నాకర్‌రావు మాతృమూర్తి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు శ్రీరామపురం గ్రామంలోని రత్నాకర్ స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రత్నాకర్ మాతృమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పేటలో ఉద్రిక్తత
### పోలీస్‌లకు, సిపిఐ శ్రేణులకు వాగ్వాదం

*అశ్వారావుపేట రూరల్, జూలై 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం ఉదయం ఉద్రిక్త



పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా గల స్థలంలో కమ్యునిష్టులు ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం గత కొన్ని నెలలుగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం పోలీస్‌లు రంగ ప్రవేశం చేసి సిపిఐ నాయకులు సయ్యద్ సలీమ్‌ను అరెస్టు చేశారు. దీంతో గృహాలు లేని నిరుపేదలంతా పోలీస్‌లకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. దీంతో ఆ ప్రదేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరుపేదల కోసం కష్టపడే నాయకుడు సలీమ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ఐ రాజేష్‌కు సిపిఐ శ్రేణులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీస్‌లు వారిని అదుపుచేసే ప్రయత్నం చేశారు

## ఘనంగా బోనాల వేడుక



*దమ్మపేట, జూలై 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం ఆషాడ బోనాల వేడుకను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను నెత్తిన పెట్టుకొని పలు ఆలయాలను మేళ తాళాలతో దర్శించుకొని అమ్మవారి ఆలయంలో బోనాలను సమర్పించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులను సమర్పించుకున్నారు. అదే విధంగా స్థానిక శ్రీ గాయత్రీ ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరించగా అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## సీతక్క పుట్టిన రోజు వేడుకలు



*అశ్వారావుపేట టౌన్, జూలై 9 ప్రభాతవార్త:*

పేద ప్రజల గుండెచప్పుడు, అడవి బిడ్డల ఆశా దీపం ములుగు ఎమ్మెల్యే సీతక్క పుట్టిన రోజు వేడుకలను అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆదివారం స్థానిక అమ్మసేవా సదనంలో ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్ ఆధ్వర్యంలో నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి రమేష్, వగ్గెల పూజ, సత్యవరపు తిరుమల, మిండ హరిబాబుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకత మల్లిఖార్జునరావు, ప్రమోద్, ఉదయ్, నరేష్, రమేష్, వెంకన్నబాబు, నాగేశ్వరావు, శేఖర్, మోహన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా సౌర యాగం

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*

మండల పరిదిలోని తిమ్మాపురం గ్రామం అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో ఆదివారం మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌర యాగం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టా దార్ పుస్తకాలు పంపిణీ
### రైతు పొలంకు వెళ్ళి పోడు పట్టా అందజేసిన ఎమ్మెల్యే





*అశ్వారావుపేట రూరల్/అర్బన్, ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. మండలంలోని కన్నాయిగూడెం, కావిడగుండ్ల, దిబ్బగూడెం, మొద్దులమడ, గుమ్మడవల్లి, నందిపాడు, కొత్త మామిళ్ళవారిగూడెం, తిరుమలకుంట, పాత రెడ్డిగూడెం గ్రామాల్లో పర్యటించిన మెచ్చా రైతులకు ప్రభుత్వం ద్వారా నూతనంగా మంజూరి చేసిన పోడు భూములకు సంబంధించిన పట్టాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపధ్యంలో కొందరు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కాగా పొలం వద్దకే ఎమ్మెల్యే మెచ్చా వెళ్ళి రైతులకు నూతన పట్టాలు పంపిణీ చేశారు.



నూతన పోడు పట్టాలు తీసుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ గ్రామంలో ఎమ్మెల్యే మెచ్చాకు మ హిళలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎన్నో ఏళ్ళుగా పోడు చేసుకొని సాగు చేసుకుంటున్న పేద గిరిజన రైతులకు నేడు హక్కు పట్టాలు ఇచ్చారని అన్నారు. సిఎం కెసిఆర్‌ను మనం మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే: పొంగులేటి

**-సోనియమ్మ చొరవతోనే తెలంగాణ**

**-పొంగులేటి రాకతో జనసంద్రం**

**-ఎంపిటిసితో 500 కుటుంబాలు చేరిక**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 9*

కాంగ్రెస్ నేత సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస ప్రభుత్వమని మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాగ్యనగర్‌తండాకు చెందిన బిఆర్ఎస్ కుటుంబాలు, నాయకులు ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్ దంపతులు పొంగులేటి సమక్షంలో 500 కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. పొంగులేటి రాకతో బారీ సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన పలువురిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలలో నమ్మకం పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులంరికీ డబుల్ బెడ రూం ఇళ్లు, 2లక్షల రూపాయల ఋణమాఫీ, అందజేస్తున్నారు. తెలంగాణ



ప్రజలు కాం గ్రెస్‌ను అధికారంలోకి తీసుకవచ్చి సోనియాగాంధీకి గిఫ్టుగా ఇచ్చేందుకు సిద్దంగా ఉందన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. దేశానికి కాంగ్రెస్‌పాలన అవసరం ఉందని ఎత్తిన జెండాను దించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కెసిఆర్ చేసిన దీక్షకు తెలంగాణ రాష్ట ్రం వచ్చిందా అంటూ విమర్శించారు. అదికారంలో ఉండి 9 సంవత్సరాలు అయినా రైతుల ఋణమాఫీ చేయకపోగా వారికి బ్యాంకుల ద్వారా ఋణసౌకర్యం కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ యావత్తు కాంగ్రెస్ వైపే చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలు నచ్చి చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్తానం ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది



స్తానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని దీమా వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు. ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్, బానోతు మంగీలాల్, గుగులోతు బాబు నాయకత్వంలో సుమారు 500 కుటుంబాలు పార్టీలో చేరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య, బానోతు విజయాబాయి, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్ ఎస్‌కె సైదులు, సర్పంచ్‌లు అజ్మీర నరేష్ నాయక్, ఆదెర్ల స్రవంతి, ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్, హీరాలాల్, దోనీ, కాపా సుదాకర్, షేర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో ఒరిగేదేం లేదు

**-కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 9*

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ తో ఒరిగేదేం లేదని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ది సిఎం కెసిఆర పార్టీతోనే సాధ్యమని తాము తిరిగి బిఆర్ఎస పార్టీలోకి వైరా శాసనసభ్యులు రాములు నాయక్ ఆధ్వర్యంలో చేరినట్లు చెప్పారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంపై నమ్మకం లేకనే తిరిగి బిఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలంతా కూడా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని తెలంగాణ వచ్చిన తరువాత జరిగిన అభివృద్దిని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, తోటకూరి రాంబాబు, డేగ



ఉపేందర్ సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, భూక్యా రాంకిషోర్‌నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్‌పాషా, యర్రబెల్లి రఘు, బానోతుకోటి, షేక్ ముస్సీర్ పటేల్, షంషుద్దీన్, ఎండి బాబు, బానోతు వీరన్న, ఆదెర్ల రామారావు, తొగర శ్రీను పాల్గొన్నారు

## సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు జారీ చేయాలి



*వైరా,జూలై09,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సాగుభూమి కలిగిన రైతులందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుసనతకాలు జారీ చేసి రైతు ఋణమాఫి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల రెండో రోజు వర్తమాన రాజకీయాలపై బొంతు రాంబాబు మితవాద రాజకీయాలపై బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం మూలంగా పేదరికం, నిరుద్యోగం, నిత్యవసర ధరల పెరుగుదల ప్రభావం ఉందనానరు. తెలంగాణ రాష్ట్రంలో సాగుభూమి కలిగిన ప్రతి రైతుకు ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు మంజూరు చేసి రైతు ఋణమాఫిని వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, మల్లెం పాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, గుమ్మా నర్సింహారావు, రాచబండి బద్రిన్న, చావా కళావతి, ఒర్సు సీతారాములు, పల్లెబోయిన క్రిష్ణ, అనుమోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో బోనాల ఊరేగింపు

*వైరా,జూలై09,ప్రభాతవార్త:*

ద్వారకానగర్‌లోని మహిళలు ఆదివారం బోనాలతో వైరా పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపు కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, బొళ్ళ గంగారావు, వాడపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు బల్లలు ఏర్పాటు



*వైరా,జూలై09,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాయపూడి నారాయణరావు, రాయపూడి వెంకటేష్ తండ్రి బలరాం జ్ఞాపకార్థం కుమారులు పాత బస్టాండ్ దగ్గర ప్రయాణీకులకు వారి సహకారంతో సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. బస్సు కోసం వేచి చూసే ప్రయాణీకులకు ఇబ్బందులు గమనించి గతంలో అక్కడ ఉన్నటువంటి సిమెంటు బల్లలు విరిగిపోవడంతో కొత్త బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి రాంబాబు, నాగేశ్వరరావుతో పాటు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.






## శాఖాంబరీగా కోటమైసమ్మ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 9*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో కోటమైసమ్మ అమ్మవారి దేవస్తానంలో ఆదివారం ఆషాడమాసం సందర్బంగా అమ్మవారు శాకాంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి ఏడాది ఆషాడమాసం సందర్బంగా అమ్మవారిని అనేక రకాల కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కులు చెలి ్లంచుకునా ్నరు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ వేణుగోపాలాచార్యులు, ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, సర్పంచ్ బానోతు బన్సీలాల్, ఎంపిటిసి మూడు జ్యోతిమోహన్, అర్చకులు కైలాసశర్మ, సాయిరాంశర్మ, జూనియర్ అసిస్టెంటు మూడు మోహన్, పర్సా లలిత్ సాయికుమార్, గణిత నారాయణ తదతరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీతోనే పరిపాలన సాధ్యం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 9*

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టీ పాలనలో పరిపాలన సాధ్యమని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. సింగరేణి మండలానికి చెందిన కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, కారేపల్లి ఉప సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు తొగర రమేష్‌లు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోశయ్య, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, జిల్లా యువజన నాయకులు ముత్యాల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## సండ్రల గూడెంలో ఘనంగా బోనాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 9*

సింగరేణి మండలం సండ్రలగూడెంలో ఆదివారం గ్రామస్తులు బారీ సంఖ్యలో బోనాలు పండుగలో పాల్గొన్నారు. గ్రామదేవతలకు ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో పంటలు సమృద్దిగా పండాలని పశువుల సంతతి వృద్ది చెందాలని కోరుతూ బోనాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు నాగేశ్వరరావు, దనసరి గురవయ్య, రామ్మూర్తి, ఎం పుల్లయ్య, సంపత్, వీరస్వామి, రాంబాబు, నవీన్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాలకులు

**గిరిజనేతర పేదలందరికీ పోడు పట్టాలివ్వాలి**

**ప్రజా పంథా రాష్ట్ర నాయకులు కెచ్చల, గోకినేపల్లి**





సత్తుపల్లి, జూలై 09, ప్రభాతవార్త: బ్రిటీష్‌కాలం నుండి ఏజెన్సీ ప్రాంతాలలో నివశిస్తున్న గిరిజనేతర పేదలందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం భూ పట్టాలు ఇవ్వాలి సీపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి, గోకినేపల్లి

వెంకటేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల గిరిజనులకు పోడు పట్టాల పేరుతో పోడు భూముల సర్వే మొత్తం లోక భూయిస్టంగా జరిగిందని వారు ఆరోపించారు. ఆదివారం సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న పంక్షన్‌హాలులో పోడు సాగుదారులందరికీ పట్టా హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో స త్తుపల్లిలో ప్రజా పందా ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ స్థాయిలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నియోజకవర్గ స్థాయిలోని గిరిజన, గిరిజన పోడు సాగుదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సదస్సుకు ప్రజా పంథా రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి, ప్రజా పందా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ పాలకులు అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లఘించడం దుర్మార్గమైన చర్య అన్నారు. గొత్తి కోయలను శత్రువులుగా చూస్తున్నారని, ఈ దేశానికి వారు మూల ఆదివాసీలని వారు అన్నారు. భూ సంస్కరణ చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే పేదలు అడవులను ఆధారం చేసుకొని జీవిస్తున్నారని వారు అన్నారు. సర్వేలో అవకతవకల వల్ల ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూముల మొత్తానికి పట్టాలు రాలేదని, ఒకే ప్రాంతంలో 2, 3 బిట్లు గా సాగు చేసుకుంటున్న భూములను కలపలేదని, సగం భూమికి మాత్రమే పట్టాలిచ్చారని వారు అన్నారు. కొనిజర్ల మండలం, యల్లన్న నగర్ వంటి చోట్ల సర్వే జరపలేదని, అడవులకు రక్షణగా ఉంటున్న ఆదివాసీలను గెంటేసి చర్యలు చేపడుతున్నారని, బడా కంపెనీలకు గనుల పేరుతో లక్షల ఎకరాల అటవీభూములను కట్టబెడుతున్నారని రంగారెడ్డి, వెంకటేశ్వరరావులు విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే పాలకులకు పోడు పట్టాలు గుర్తుకు వస్తున్నాయని, తొమ్మిదేళ్ల కేసీఆర్ పోడు సాగు దారులపై అటవీ అ ధికారులతో హింసాత్మకంగా దాడులు చేయించారని ఆరోపించారు. ప్రజా ఉద్యమాల ఫలితంగానే నేడు ఓట్ల కోసమైన కొన్ని సంవత్సరాలపాటు సాగదీసి అరకొరగా ఈ పట్టాలు ఇచ్చారని వారు అన్నారు. గిరిజనేతర పేదలు, దళితులు, బీసీలకు రాష్ట్రంలో పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 4 లక్షల మందికి 11.5 లక్షల ఎక రాలకు పట్టాలిస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పి నేడు కేవలం లక్షన్నర మందికి 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇవ్వడం ప్రజల పట్ల పాలకులకు ఉన్న చిత్త శుద్ధిని తెలియజేస్తుందని ఈ సందర్భంగా రంగారెడ్డి, వెంకటేశ్వరరావులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోకలకుంట రవి, తాటినేని శ్రీనివాసరావు, ప్రజా పందా పార్టీ జిల్లా నాయకులు ఎ. వెంకన్న, అమర్లపూడి రాము, గంటా శ్రీను, లాల్ మియా, బీరెల్లి లాజర్, అమర్లపూడి షరత్, తాటి రాజు, ఒగ్గు నాగిరెడ్డి, సారా సీత, పుచ్చా కృష్ణవేణి, నెక్కొండ అలవేలు, మడవి వెంకటమ్మ మరియు గిరిజన, గిరజనేతర పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## జాఫర్ కుటుంబాన్ని పరామర్శించిన సంభాని, దయానంద్



తల్లాడ, జులై 09, ప్రభాతవార్త

ఇటీవల మృతిచెందిన మహమ్మద్ జాఫర్ కుటుంబాన్ని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఆమ్ అద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు పరామర్శించారు. ఈ సందర్భంగా జాఫర్ మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్



నాయకులు బాలాజీ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, టీఆర్ఎస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, శీలం సత్యనారాయణరెడ్డి, పోతురాజు కోటయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు బంధు కన్వీనర్ డి.వెంకట్‌లాల్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, తూము వెంకట నారాయణ, కలకొడిమ చైర్మన్ దిరిశాల నరసింహారావు, అంజనాపురం సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు, సరికొండ అప్పలరాజు, నున్నా శ్రీను, లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల శీతారామిరెడ్డి, రంగం బంజర్ సర్పంచ్ షేక్ సాధిఖ, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, కటికి కిరణ్, షేక్ జమాల్ లతో పాటు పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ: పొంగులేటి



కల్లూరు, జులై 09, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఖమ్మం మాజీ ఎంపి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కల్లూరులో 4వ రోజు గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడుతూ కార్మికులకు తోడుగా కాంగ్రెస్ పార్టీ అండదండలున్నాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని, మరో 50 రోజులు ఈ ప్రభుత్వం ఉంటుందన్నారు. తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టి అని, మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, గ్రామ పంచాయితీ కార్మికునికి రూ. 20 వేలు నుండి రూ. 25 వేల వరకు జీతం ఇచ్చే విధంగా, తరువాత ఉద్యోగ భద్రత, ఉద్యోగస్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని పంచాయితీ కార్మికులకు భరోసా కల్పించారు. గ్రామపంచాయితీ కార్మికుల సంఘం నాయకులు ఓల కృష్ణకు పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి బలపరిచిన అభ్యర్థి కొండూరి సుధాకర్, యాస వెంకటేశ్వరరావు, నోటి కృష్ణారెడ్డి, యువ నాయకులు కాటేపల్లి కిరణ్, ఎస్‌కె. ఉస్మాన్, ఎస్‌కె. మైబు, ఏనుగు సత్యంబాబు, దేవరపు అభిలాష్, గుగులోత్ కృష్ణ, వేమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అక్కెనపల్లి నరేష్

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామన్నగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అక్కెనపల్లి నరేష్ ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగ నసీర్‌గౌడ్ అక్కెనపల్లి నరేష్‌ను సన్మానించారు.

## వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు 09 ప్రభాతవార్త

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా అడ్డగూడూరు వచ్చిన వాణి శ్రీకాంత్‌రాజ్‌లకు ఆ సంఘం నాయకులు, అభిమానులు బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. గజమాల, శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి వారి చేత కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటుకల చిరంజీవి, కొమ్ము లింగస్వామి, గణేష్, శోభన్‌బాబు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్ ఎస్ఐగా నరేష్

నూతనకల్ 09 ప్రభాతవార్త

నూతనకల్ ఎస్ఐగా సిహెచ్.నరేష్ ఆదివారం నియమితులయ్యారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రసాద్ తిరుమలగిరికి బదిలీ అయ్యారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ నూతనకల్ ఎస్ఐగా నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతానని ప్రజాప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు అర్వపల్లిలో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం గజ మాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు బైరబోయిన సైదులు, వీరపాపయ్య, కరుణకుమార్, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు

నూతనకల్ 09 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు నూతనకల్‌లో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

అడ్డగూడూరు 09 ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మానాయికుంట గ్రామంలో చోటు చేసుకుంది. కడారి వెంకన్న(45) గత మూడు సంవత్సరాల నుండి మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్నాడు. ఆరోగ్యం కోలుకోకపోవడం వల్ల ఈ నెల 5న మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించాడు.

## గ్రంథాలయ నిర్మాణానికి భూమి పూజ



కల్లూరు, జులై 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో గల హరిజనవాడ కాలనీలో ఆదివారం సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, చెన్నూరు సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావు లైబరీ రీడింగ్ హాల్‌కు భూమి పూజ చేశారు. వీటి నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధులు రూ. 25 లక్షలు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో మంజూరు చేయటం జరిగిందని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు జినుగు శ్రీనివాసరావు, కంచిపోగు యశోద, చెన్నూరు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జాలా అప్పారావు, మాదాల వెంకటేశ్వరరావు, జాలా వెంకట కృష్ణ, పసుమర్తి వెంకన్న, కంచపోగు లక్ష్మయ్య, కంచపోగు కాటయయ, కంచపోగు యాకోబు, కంచపోగు ఇస్సాకు, పిఆర్ ఎఈ సాంబశివరావు, చెన్నూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వేలైన్ 'మాకొద్దు'

## -ప్రాణత్యాగాల కైనా సిద్ధం కాని రైల్వేలైన్‌కు అనుమతించం
## -భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పిన రైతులు, రాజకీయ పక్షాల నేతలు

**నేలకొండపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** తమ పంట పొలాల మీదుగా నిర్మించనున్న డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వేలైన్ 'మాకొద్దు' అంటూ నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల రైతులు, రాజకీయ పక్షాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ రైల్వేలైన్ నిర్మాణం వలన తమ పంట భూములు కోల్పోతామని, తమకు ఎటువంటి ఉపయోగం లేదని వారు వెల్లడించారు. ప్రాణత్యాగాల కైనా సిద్ధపడతాము కానీ రైల్వేలైన్ నిర్మాణంకు అనుమతించబోమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రైల్వేలైన్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం బోదులబండ గ్రామం నందు వివిధ గ్రామాల రైతులు, పలు రాజకీయ పక్షాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ రైల్వేలైన్ వలన చిన్న,సన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు చెప్పారు. ఈ రైల్వేలైన్ వలన ఈ ప్రాంత ప్రజలకు గానీ, రైతులకు గానీ, గ్రామాలకు గానీ, మండలంకు గానీ ఎటువంటి ఉపయోగం లేదని వారు చెప్పారు. రైల్వేలైన్ వేయగా మిగిలిన భూమి సేద్యానికి కూడా ఉపయోగపడదని వారు అన్నారు. గతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణంకు, ఇటీవల కోదాడ టూ కురవి జాతీయ రహదారి నిర్మాణానికి తమ భూములను కోల్పోయామని, మళ్ళీ తమ భూములను కోల్పోవడానికి ఏమాత్రం సిద్ధంగా లేమని వారు చెప్పారు. ఎవ్వరికి ఉపయోగం లేని రైల్వేలైన్ అలైన్‌మెంట్ మార్చాలని, భూముల సర్వేకు ఏమాత్రం అనుమతించబోమని వారు చెప్పారు. భూములు కోల్పోతే తమ ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దిగజారి ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఎట్టి పరిస్థితులలో రైల్వేలైన్ నిర్మాణం కోసం తాము భూములు ఇచ్చేది లేదని వారు తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, పైనంపల్లి, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, అనంతు కాశయ్య, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మీసా ముత్తయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకన్న, మండల బిఆర్ఎస్ నాయకులు అనగాని నర్సింహారావు, రాయపాటి శ్రీను, రైతులు ఏటుకూరి ప్రకాశరావు, గడుపూడి పద్మ, వట్టికూటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 4వ రోజుకు చేరిన జిపి కార్మికుల నిరవధిక సమ్మె

**నేలకొండపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె ఆదివారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. ఈ శిబిరంలో నిరవధిక సమ్మె చేస్తున్న అనాసాగరం గ్రామ పంచాయతీ కార్మికుడు బొడ్డు బాబు ఆకస్మికంగా కళ్ళు తిరిగి క్రింద పడిపోవడంతో కొంత అస్వస్థతకు గురైనాడు. వెంటనే అస్వస్థతకు గురైన కార్మికుడు బొడ్డు బాబును సహచర కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించి వైద్య సేవలు అందించారు. ఈ సమ్మె శిబిరాన్ని టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు గుండు శ్రీనివాసరావు, నాయకులు కోలేటి మస్తాన్‌రావు సందర్శించి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిబిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఎస్‌కె.రహమతుల్లా, మండల కమిటీ అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, వెంకటేశ్వర్లు, సైదులు, పుల్లయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతమైన నెల నెల వైద్య శిబిరం

**నేలకొండపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు నిర్వహించిన నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపు 205మంది వివిధ రకాల రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. 94మంది షుగర్ వ్యాధి పేషంట్లకు, 38మంది చెవి,ముక్కు, గొంతు వ్యాధి రోగులకు వైదులు వైద్య పరీక్షలు చేసారు. అలాగే, 47మంది కంటి రోగులకు శరత్ మాక్సి విజన్ హస్పిటల్ వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతేకాక, 26మంది సాధారణ రోగులకు వైద్య సంభందమైన సేవలను అందచేసారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ గుడిపూడి రాజేష్ రోగులకు వైద్య సేవలను అందచేసారు. షుగర్, బిపి రోగులకు నెలకు సరిపడ మందులు కేవలం రూ.100లకే అందచేసారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షలకు వసుంధర ఒకేషనల్ ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వారు తమ సేవలను అందచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, పుష్పలత, నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఏలూరి కోదండరామారావు, మంకెనపల్లి నర్సింహారావు, దండా సూర్యనారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, దండా సైదారావు, సామాల మల్లికార్జునరావు, సతీష్ , అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ కుటుంబాన్ని పరామర్శించిన ఈరు

**కామేపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** జోగ్గూడెం గ్రామంలో గుగులోత్ సీతారామ కుటుంబాన్ని టీఎస్‌టీటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ ఈరు ఆదివారం పరామర్శించారు.సీతారామ ఇటీ వలన మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.సీతారామ మృతి తీరని లోటు అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.25కేజీల బియ్యంను సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్, ఉపాధ్యాయులు భూక్యా కిషన్, అజ్మీర వీర్యా,హరినాయక్, కేలోత్ నరేష్, అంగోత్ రమేష్, నాగేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.



## పీవైఎల్ సభ్యత్వ నమోదు ప్రారంభం



**కామేపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** పీవైఎల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను కామేపల్లి, కారేపల్లి మండలాల్లో ప్రారంభించిన్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్ ఆదివారం తెలిపారు.యువతను స్వయంగా కలిసి ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ సభ్యత్వంను చేపట్టిన్నట్లు తెలిపారు.సంఘం బలోపేతంకు,యువత సమస్యల పరిష్కారానికి రాజీలేకుండా పోరాడటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం శ్రేణులు,యువజనులు పాల్గొన్నారు.




# పర్యాటకులను ఆకర్షించే విధంగా బౌద్ధస్థూపాన్ని తీర్చిదిద్దుతాం

## -బుద్ధవనం ప్రాజెక్టు స్పెషలాఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య వెల్లడి



**నేలకొండపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** పర్యాటకులను ఆకర్షించే విధంగా బౌద్ధస్థూపంను సుందరంగా తీర్చిదిద్దుతామని బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషలాఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూర్ చేయనున్నదని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్ధస్థూపంను ఆయన సందర్శించి పరిశీలించారు. బౌద్ధస్థూపం, దాని పరిసరాలను ఆయన కలియతిరిగారు. బౌద్ధస్థూపం ప్రాంతంను పర్యాటకంగా ఏవిధంగా అభివృద్ధి చేయాలనే అంశాలను ఆయన పరిశీలించారు. బౌద్ధస్థూపం ప్రాంగణంలో నిర్మాణమౌతున్న హరిత రిసార్ట్సును త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాసరెడ్డి, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జూలై 9 (ప్రభాతవార్త):** గౌడకుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటిఆర్ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేజికేఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జిల్లా కలక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆయన ఆదివారం నేలకొండపల్లి నందు కల్లు గీత కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. అంతకు ముందు రాజేశ్వరపురం, ముటాపురం, చెన్నారం, బోదులబండ, అనాసాగరం, సదాశివపురం, బైరవునిపల్లి, చెరువుమాధారం గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. కల్లుగీత కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య, స్థానిక కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లారపు నర్సింహారావు, నాయకులు ఎడవల్లి వీరస్వామి, మల్లారపు శ్రీను, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం, జూలై 9, (ప్రభాతవార్త):** పిండిప్రోలు గ్రామంలో ఆదివారం న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ నిర్వహించారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.... రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఎరువులు, విత్తనాలు, రైతులకు సబ్సిడీ ద్వారా అందించాలి రైతులు బ్యాంకు రుణాలను పాతవి తక్షణమే మాఫీ చేయాలని, రైతులు కొత్త రుణాలను బ్యాంకుల ద్వారా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతివృష్టి, అనావృష్టి వలన రైతాంగం నష్టపోతున్నారని, పెట్టిన విత్తనాలు మొలకెత్తకుండా పొట్లిపోవటం జరుగుతుందని అనుకోని రీతిలో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని, వర్షాలు లేకపోవడం వలన రైతులు పెట్టిన విత్తనాలు మొలక రాకా తీవ్ర ఆందోళనలో రైతాంగం మొత్తం ఉందని, తక్షణమే ప్రభుత్వం పరిశీలన చేసి సంబంధిత అధికారులతో సర్వే చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటరామిరెడ్డి, గొర్రెపాటి రమేష్, అచ్చా ఉప్పలయ్య, వీరస్వామి, నాగయ్య, మల్సూరు, షబ్బీర్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

## -నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం
## -అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం



-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు.

ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



## లక్ష్మీనగరంలో అమ్మవార్ల జాతర తేదీలు ఖరారు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామదేవతలు అయినా మైదమ్మ, పూలమ్మ, ముత్యాలమ్మ గ్రామదేవతల జాతర తేదీలను గ్రామస్తుల ఆధ్వర్యంలో పెద్దలు ఖరారు చేశారు. ఆదివారం జరిగిన గ్రామపెద్దల సమావేశంలో జాతర తేదీలను ఖరారు చేస్తూ తీర్మానించారు. ఈ నెల 16న మరిదమ్మ వారి జాతర 18వ తేదీన పూలమ్మ వారి జాతర 25వ తేదీన ముత్యాలమ్మ వారి జాతర నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు డింకి రాంబాబు, కార్యదర్శి దల్లి హరిబాబు, జాయింట్ సంయుక్త కార్యదర్శి మద్ది అంజిరెడ్డి, సభ్యులు మామిడి రాజు, పిట్ట కృష్ణారెడ్డి, రాంబాబు, గోసుల వెంకటేశ్వరరావు, జి.శివ, గూడవల్లి శ్రీను, సతీష్‌రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ జాతరకు గౌరవ అధ్యక్షులు శిరపు వెంకటరమణారెడ్డి, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, ఎం.నటరాజుస్వామి, శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, సతివాడ జగదీష్, ఎడారి నాగేశ్వరరావు, అచ్చిశ్రీనివాసరెడ్డి, వాకచర్ల గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు 15 బల్లాలు, మేనా బహూకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి హైద్రాబాద్ వాస్తవ్యులు ఉపాధ్యాయుల వేణుగోపాల్, అనురాధ దంపతులు స్వామి వారికి ఉదయం బాలబోగానికి ఉపయోగించే మేన, సోమవారం నిత్యకళ్యాణంలో పాల్గొనే భక్తులు కూర్చోవడానికి 15 బల్లాలు బహూకరించారు. వీటి విలువ రూ.1,50,000లు అని తెలియజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసి ఈ బల్లాలను, మేన అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## వైభవోపేతంగా మహంకాళి అమ్మవారి బోనాల పండుగ





### -మిన్నంటున సంబురాలు ... అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
### -ఆకట్టుకున్న పోతురాజు వేషధారణ

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన ఎటపాకలోని శ్రీమహంకాళి అమ్మవారి దేవస్థానం వద్ద బోనాల పండుగ ఆదివారం వైభవోపేతంగా భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ముందుగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి ఉదయం నుండే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవరబాలుడు బంటు రాజు నేతృత్వంలో జరిగిన వేడుకలో చుట్టు పక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు, దేవరబాలలు బోనం ఎత్తుకుని నాట్యం మాడారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఎటపాక పురవీధులలో తిరిగారు. వీరికి గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతి ప్రకారం బిందెలో



నీళ్ళు తీసుకువచ్చి అరబోసి కొబ్బరికాయ కొట్టి హారతి పట్టి ఘనంగా సాగనంపారు. డప్పు వాయిద్యాల నడుమ బోనం ఎత్తికుని వస్తున్న అమ్మవారికి యువకులు నృత్యాలతో స్వాగతం కలిపిన విధానం చూపరులను ఆకట్టుంది. ముక్కోటి దేవతల తమ్ముడు పోతురాజు వేషం వేసుకున్న వేషధారకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాల్లో దేవర బాలలు రాజి, శివ, పింకి, నందిగామ రాము, ఆర్.కొత్తగూడెం మహేష్, కుమ్మరమ్మ, ఎటపాక యూత్ సభ్యులు జయంత్, సాయి, ఉదయ్, చందు, శివ, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజనల్ మేనేజర్ సెల్: 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్: 90591 02555